## అభివృద్ధిని చూసి ఓటెయ్యండి



16లో...


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 22, నవంబర్ 2023 16 పేజీలు


## కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు



2 లో..

### నూరుశాతం ఉత్తీర్ణత లక్ష్యం

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు కొనసాగతున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో కూడా నూరుశాతం ఉత్తీర్ణత సాధించేందుకుగాను జిల్లాస్థాయిలో విద్యాశాఖ అధికారులు ముందుగానే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉదయం వేళల్లో పాఠశాల ప్రారంభ సమయానికి గంటసేపు ముందే పదవ తరగతి విద్యార్థులకు క్లాసులు ప్రారంభిస్తున్నారు. టైం టేబుల్‌ను ఏర్పాటు చేసుకుని అందుకు అనుగుణంగా తరగతులు నిర్వహిస్తున్నారు.



జమ్మికుంట, జోగిపేటలో.. ఐటి అధికారులు ఏకకాలంలో ఐదు చోట్ల దాడులు

2 లో..

## ఐటి దాడులతో ఉలిక్కిపడ్డ జమ్మికుంట వ్యాపారులు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యాపార కేంద్రంతో పాటు మంగళవారం తెల్లవారుజామున జమ్మికుంట పట్టణంతో పాటు సంగారెడ్డి జిల్లా జోగిపేటలో జమ్మికుంట వ్యాపారులకు చెందిన కాటన్ మిల్లులలో వారి కార్యాలయాలలో, ఇళ్లలో ఏకకాలంలో ఐదు గ్రూపులు దాడులు చేస్తూ, రికార్డులు స్వాధీనం చేసుకుని, తనిఖీలు నిర్వహిస్తున్న సంఘటన ఇటు జమ్మికుంటలో.. అటు జోగిపేటలో వ్యాపార వర్గాలను ఒక్కసారిగా భయభ్రాంతులకు గురిచేసింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే జమ్మికుంట పట్టణంలోని ఆదిత్య కాటన్ మిల్లులోను, దాని భాగస్వాములు ముక్కా శివకుమార్, ముక్కా నారయణ ఇండ్లలోను మూడు వాహనాలలో వచ్చిన ఐటి శాఖ అధికారులు, మూడు గ్రూపులుగా విడిపోయి, భారీ పోలీస్ బందోబస్తు మధ్య ఏకకాలంలో ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు.

## ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ పమేల సత్పతి



2లో...

## సక్రమంగా పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

2లో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర శాసన సభకు జరుగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్



# ఐటి దాడులతో ఉలిక్కిపడ్డ జమ్మికుంట వ్యాపారులు





**మొదటి పేజి తురువాయి..**

ఐటి అధికారులు మీడియాను సైతం వారి దరిదాపుల్లోకి రానివ్వడంలేదు. ఎలాంటి వివరాలు వెల్లడించడానికి మొగ్గు చూపటంలేదు. సంఘటన స్థలానికి వెళ్లిన విలేకరులను పోలీసుల సహాయంతో వెనుకకు పంపించివేసారు. ఆదిత్య మిల్లులో భాగస్వాములుగా ఉన్న ఒకే కుటుంబానికి చెందిన దాయాదులు గత కొంత కాలంగా వ్యాపారంలో ఆర్థిక విషయాలలో వచ్చిన పొరబుచ్చాలు చిలికి.. చిలికి గాలివానల మారి, వ్యాపార సామ్రాజ్యం కూల్చివేతకే పరిస్థితులు దారిచూపుతున్నాయి. కరీంనగర్ జిల్లా కాటన్ ఇండస్ట్రీస్‌లో ముక్కా శివకుమార్ ఒక నిజాయితీ గల వ్యాపారిగా ఐటి శాఖ అధికారులకు, వ్యాపార వాణిజ్య వర్గాలకు పేరున్న వ్యక్తి, ఆయన కుటుంబానికి చెందిన దాయాదులు ఆయనను అబాసుపాలు చేయడానికి కుట్రలు పొందారని జమ్మికుంటలోని వ్యాపార వర్గాలు కోడై కూస్తున్నారు. ఆదిత్య కాటన్ మిల్లు, జమ్మికుంటకు చెందిన మరో ముగ్గురు వ్యాపారులతో కలిసి, సంగారెడ్డి జిల్లా జోగిపేటలో గత కొన్ని సంవత్సరాలుగా అక్కడ కాటన్ జిన్నింగ్ మిల్లు నడుపుతున్నారు. ఆ వ్యాపార కేం ద్రాలలోను, కార్యాలయాలలోను, వారి ఇండ్లలోను ఐటి అధికారులు దాడులు చేస్తున్నట్లు తెలిసింది. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ముక్కా శివకుమార్ ఇంటిలో సోదాలు చేసిన ఐటి అధికారులు ఏమి లభించకపోవడంతో కొన్ని రికార్డులను స్వాధీనం చేసుకుని ఆదిత్య కాటన్ మిల్లుకు చేరుకున్నారు. అటు కాటన్ మిల్లులలోను, ఇటు ముక్కా నారయణ ఇంటి వద్ద ఈ వార్త పంపుతున్న సమయం 9గంటల వరకు మూడు దిక్కుల ఇంక సోదాలు కొనసాగుతూనే ఉన్నాయి. పలు చోట్ల అనుమానం ఉన్న రికార్డులను ఐటి అధికారులు స్వాదీనం చేసుకున్నట్లు తెలుస్తుంది.

**ఐటి దాడుల వెనుక.. అదృశ్యహస్తం ఏవరిది..? దాయాదుల పనా..?**

జమ్మికుంట పట్టణంలోని ప్రముఖ ఆదిత్య కాటన్ మిల్లులో, మిల్లు యజమానుల ఇండ్లలో, వారికి సంబంధమున్న జోగిపేటలోని అక్కడి మిల్లులు, కార్యాలయాలలో ఏకకాలంలో ఐటి శాఖ అధికారుల దాడులు జరుగుతున్న సంఘటనల వెనుక.. అదృశ్యహస్తం ఏవరిదని కరీంనగర్ జిల్లా కాటన్ మార్కెట్ వర్గాలు, జమ్మికుంటలోని వ్యాపార వర్గాలు తీవ్ర అందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఒక ప్రముఖ వ్యాపారి కుమారుల మధ్య వచ్చిన ఆర్థిక సమస్యల గొడవ, 2019 నుండి 2023వరకు జరిగిన పెద్ద మనుషుల పంచాయితీల పరంపరలో సదరు పెద్ద మనుషులను లెక్కచేయకుండా, ఐటి శాఖ అధికారులకు కొందరు ఫిర్యాదు చేసినట్లు పట్టణంలోని వ్యాపార వర్గాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఐటి శాఖకు ప్రతియేట పెద్ద మొత్తంలో ఇన్‌కాం టాక్స్ చెల్లించే మిల్లులలో ఈ మిల్లు ప్రథమ స్థానం నిలుస్తుంది. అలాంటిది నెల రోజుల క్రితమే జమ్మికుంటలో ఐటి దాడులు జరుగుతాయని, ముందుగా జోస్యం చెప్పిన ఆ అపరిచితుడు ఎవరు.. అంటూ ప్రశ్నోప్రశ్నలు వేసుకుంటున్నారు. ఇంతకి ఆ వ్యక్తికి ఐటి శాఖ డైరెక్టరేట్ వరకు సహకరించిన పెద్దలెవరు..? అంటూ వ్యాపార వర్గాలు ఆరాతీస్తున్నారు.

**ఎన్నికల వేళ రాజకీయ కోణం ఉందా..?**

రాష్ట్రంలో వాడివేడిగా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడిన వేళ హోరాహోరిగా ప్రచారహోరు ప్రజలను హోరెత్తిస్తున్నాయి. ఈ సమయంలో జమ్మికుంటలో వ్యాపార వర్గాలపై ఐటి దాడులకు పాల్పడిన అదృశ్య రాజకీయ శక్తులు ఏమైన ఉన్నాయా..? అన్న కోణంలో పట్టణంలో అనేక పుకార్లు షికార్లు చేస్తున్నాయి. 2021 ఉప ఎన్నికల సమయంలో ఒక ప్రముఖ రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తికి ఈ మిల్లు యాజమాన్యం ఆర్థికంగా డబ్బు వెసూలుబాటు అందించిందన్న కోణంతో రాజకీయ కక్షగా దాడులు జరగుతున్నాయని మరికొన్ని వర్గాలు బాహటంగా అంటున్నాయి. రాజకీయాలకు అతీథంగా అన్ని వర్గాల వారికి సోదరభావంతో మెదిలేవారికి ఒక రాజకీయ పార్టీని ఎప్పుడు నెత్తిపై ఎత్తుకున్న చరిత్రలేదు.. అధికారంలో ఏ రాజకీయ పార్టీ ఉంటే వారి పాట పాడడం, వ్యాపార వర్గాలలో సహజ లక్షణం. అలాంటిది ఎన్నికల వేళ జమ్మికుంటలో ఐటి దాడులు రాజకీయ వర్గాల మీద జరగవల్సిందిపోయి, వందలాది హామాలి కుటుంబాలకు ఉపాధి కల్పించే వ్యాపార వర్గాలపై కక్షపూరితమైన చర్యలకు పాల్పడడంతో వ్యాపారవర్గాలు లబోదిబోమంటున్నాయి. ఏదిఎమైనప్పటికి ఈ పాపం మూటకట్టుకున్నది ఎవరో..? కొద్దిరోజుల్లో బయటకు వస్తుందని, జమ్మికుంట వ్యాపారులు తెగేసి చెబుతున్నారు.





## ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజి తురువాయి..**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేల సత్పతి**

**కరీంనగర్ ప్రభాతవార్త:** పీఓ, ఎపీఓలకు గతంలో ఎన్నికల విధులను నిర్వర్తించిన అనుభవం ఉన్నప్పటికి, డిసెంబర్ 30న జరగనున్న పోలింగ్ నాడు పోలింగ్ కేంద్రంలో నిర్వర్తించే ప్రతి ఒక్కరు కచ్చితమైన అప్రమత్తతో ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళవారం హుజురాబాద్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, తిమ్మాపూర్ మండల కేంద్రంలోని జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో పీఓ, ఎపీఓలకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి హాజరై శిక్షణలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రంలో పనిచేసే సిబ్బందికి టెండర్ ఓటు, పోల్ ఓట్‌పై ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఓటును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రానికి వచ్చే ఓటరుకు ఎపిక్ కార్డు లేకపోయిన ఎన్నికల సంఘం గుర్తించిన 12 రకాల ఫోటో గుర్తింపు కార్డులలో ఎదైన ఒక దానిని చిరునామాతో సంబంధం లేకుండా అనుమతించి ఓటును సద్వినియోగించుకునేలా చూడాలన్నారు. మైనారిటీ మహిళా ఓటర్లను గుర్తించడానికి పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వర్తించే మహిళా సిబ్బంది ద్వారా ధృవీకరించుకోవాలని, పోలింగ్ రోజున ఎమైన సమస్యలు ఎదురైనట్లయితే వెంటనే సెక్టోరల్ అధికారి దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. ఓటరు పోలింగ్ కేంద్రంలోని ప్రవేశించినప్పటి నుండి తన ఓటును



సద్వినియోగం చేసుకుని తిరిగి వెళ్లే వరకు ప్రతి ఒక్కరు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, ఏ పోలింగ్ కేంద్రంలో కూడా ఒక్క ఓటు కూడా దుర్వినియోగం కాకుండా బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. పోలింగన రోజు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై శిక్షణ ఎంత ఉన్న, ఖచ్చితమైన నిబంధనలను పాటించి విజయవంతం చేసినప్పుడు ఆ విధులకు సార్ధకత లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ ఎస్.రాజు, నోడల్ అధికారి పద్మావతి, హుజురాబాద్ మున్సిపల్ కమీషనర్ సమయ్య, కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల్, శంకరపట్నం తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## సక్రమంగా పోలింగ్ నిర్వహణకు
# కట్టుదిట్టమైన చర్యలు

**మొదటి పేజి తురువాయి..**






ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ పోలింగ్ రోజు అత్యవసర సేవలుకింద విధులు నిర్వహించే ఓటర్లు తమ ఓటు హక్కు ముందస్తుగా వినియోగించుకునేందుకు ఎన్నికల కమీషన్ అవకాశం కలి ్పంచిందని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులకు తప్పనిసరిగా ఇంటి నుంచి ఓటు మక్కు వినియోగించుకునే ఓటర్ల జాబితా వివరాలను అందజేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం, గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో 60శాతం వెబ్ కాస్టింగ్ చేయాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కెమరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 98వేల 348 ఓటరు గుర్తింపు కార్డులు ముద్రణకు ఆర్డర్ పెట్టామని, ఇప్పటి వరకు 72వేల 753 ఓటరు గుర్తింపు కార్డులు జిల్లాకు చేరుకున్నాయని, వాటిలో 293 మినహాయించి మిగిలన కార్డులు పంపిణీ చేశామని, ఓటరు గుర్తింపు కార్డు ప్రింటంగ్ వారితో సమన్వయం చేసుకున్నామని, మరో 14వేల 962 ఓటరు గుర్తింపు కార్డులు జిల్లాకు చేరుకుంటున్నాయని, మరో రెండు రోజుల్లో 7వేల 719 ఓటర్లు గుర్తింపు కార్డులు వస్తాయని, వీటిని త్వరితగతిన పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ, పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సిహెచ్.మధుమోహన్, మంథని రిటర్నింగ్ అధికారి వి.హనుమ నాయక్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ తదితరులున్నారు.

## కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు

మొదటి పేజ తరువాయి

డిసెంబర్ మొదటి వారంలో రెండు పూటల ప్రత్యేక తరగతులు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సాయంత్ర పాఠశాలల సమయం అవగానే మరోగంట ప్రత్యేక తరగతులు నిర్వహించేలా చర్యలు చేపట్టారు. ఆయా సబ్జెక్టులలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు ఎప్పటికప్పుడూ పాఠాలను బోధించి పరీక్షలను నిర్వహించి వార్షిక పరీక్షలకు సిద్ధం చేసేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ఈ ఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధించి ముందు వరుసలో నిలిచేందుకు అధికారులు, ఉపాధ్యాయులు ప్రతే ్యక దృష్టి సారించారు. సిలబస్‌ను కూడా సకాలంలో పూర్తి గావించి ప్రత్యేక తరగతులపై మరింత దృష్టి సారించి వార్షిక పరీక్షల్లో ఎక్కువ మంది విద్యార్థులు 10జిపిఏ సాధించేలా కృషి చేస్తన్నారు. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో బోధనపై కొంతమేరకు ఎన్నికల ప్రభావం చూపుతుంది. ఉపాధ్యాయులకు ఎన్నికల డ్యూటీలను కెటాయించడంతో శిక్షణకు హాజరవుతున్నారు. దీంతో విద్యా బోధన కొంత మేరకు వెనకబడుతుంది. ఈ క్రమంలో అనుకున ్న సమయంలో సిలబస్ పూర్తి చేసే పరిస్థితి కనిపించడం లేదు. ఎన్నికల దృష్ట్యా 10వ తరగతి వార్షిక పరీక్షలు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జరుగుతాయా అనే సందేహం ఉపాధ్యాయులు, విద్యార్థుల నుండి వ్యక్తమవుతుంది. ఏది ఏమైనప్పటికి సకాలంలో సిలబస్‌ను పూర్తిగావించి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేసే పనిలో ఉపాధ్యాయులు నిమగ్నమైయ్యారు.

# కార్మికులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది

**- సింగరేణి కార్మికుల దీవెన యాత్రలో కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



కార్మికుల సమస్యలను పరిష్కరించి, ప్రతినిత్యం కార్మికుల పక్షాన ఉంటానని రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. సింగరేణి కార్మికుల దీవెన యాత్రలో భాగంగా మంగళవారం భాగంగా మంగళవారం జిడికె 11వ ఇంక్లయిన్‌లో ఉదయం కార్మికులను ఆయన కలిసి రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్‌ను, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి, గుమ్మడి కుమారస్వామి, ఎఐటియుసి నాయకులు ఆరెల్లి పోశం, కె.స్వామి కార్మికులను ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో సింగరేణిలో నెలకొన్న సమస్య లను పరిష్కరించి, కార్మికులకు అండగా ఉంటామని అన్నారు. సైనికుడికి ఇచ్చిన గౌరవం సింగరేణి కార్మికులకు ఇస్తామని తెలిపారు. గోదావరిఖనిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని చెప్పి కెసిఆర్ కార్మికులను మోసం చేశాడని ఆరోపించారు. ఈ ప్రాంత సమస్యలపై గత 25 సంవత్సరాలుగా నిరంతరం పోరాటం చేస్తున్న నాకు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, ఆర్జీ 1 వైస్ ప్రెసిడెంట్ సదానందం, సెంట్రల్ క్యాంపెనింగ్ ఇన్‌చార్జి వికాస్ కుమార్ యాదవ్, సెంట్రల్ జాయింట్ సెక్రటరీ రాజేందర్, గడ్డం కృష్ణ, సెంట్రల్ సెక్రటరీ ఎట్టం క్రిష్ణ, సమ్మయ్య యాదవ్, అల్లావుద్దీన్, ఎదులాపురం శ్రీనివాస్, గాదె సంపత్, పృథ్వీ రాజ్, సంపత్, నయీం, తాళ్లపల్లి కుమార్, లింగస్వామి, మహాంకాళి స్వామి, మారెల్లి రాజిరెడ్డి, పెంచాల తిరుపతి, జనగామ శ్రీనివాస్, కిరణ్ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు



## అక్రమ మద్యం పట్టివేత

జమ్మికుంట, ప్రభాత వార్త:



అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎండి. అక్బర్ హుస్సేన్ తెలిపారు. ఇల్లందకుంట, సిరిసేడు గ్రామానికి వెళ్ళే దారిలో దారి కాపల నిర్వహిస్తుండగా మెట్‌పల్లి గ్రామానికి చెందిన తాళ్ళపల్లి గోదారి అనే వ్యక్తి వద్ద 6.3 లీటర్ల మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకుని తాళ్ళపల్లి గోదారిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ అక్బర్ హుస్సేన్ తెలిపారు. దొరికిన మద్యం బాటిళ్ళ విలువ రూ. 6930 ఉంటుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమంగా మద్యం, గుడంబా, గంజాయి, రవాణా చేసిన, నిల్వ ఉంచిన, అమ్మిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ దాడులలో ఎస్ఐ లు రమాదేవి, కబీర్, దాస్, హెడ్ కానిస్టేబుల్ అయిలయ్య, కానిస్టేబుళ్ళు విశ్వజ్ఞ, కానిస్టేబుళ్ళు పద్మావతి, శైలజ పాల్గొన్నారు. ఎటువంటి సమాచారం ఉన్న ఎక్సైజ్ సిఐ నెం 8712658812 నకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేరును గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ ప్రచారానికి వెళుతూ రోడ్డు ప్రమాదం, వ్యక్తికి తీవ్రగాయాలు

**-కాలు విరిగి కరీంనగర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వైనం**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల కేంద్రంలో మంగళవారం రోజున బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచార నిమిత్తం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావ్ వచ్చిన నేపథ్యంలో చిన్న ముల్కనూర్ గ్రామానికి చెందిన పెసరి పెద్ద మల్లయ్య బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త తన స్వంత ద్విచక్ర వాహనంపై ప్రచార కార్యక్రమానికి వచ్చే క్రమంలో చిన్న ముల్కనూర్ హైస్కూల్ సమీపంలోని ప్రధాన రహదారి మీద ఉన్న గొయ్యిని తప్పించబోయి అదుపుతప్పి కిందపడి తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. వెంటనే చికిత్స నిమిత్తం ఆటోలో కరీంనగర్‌లోని హాస్పిటల్‌కు పంపించారు. ప్రస్తుతం ఓ ప్రైవేట్ హాస్పిల్‌లో చికిత్స పొందుతున్నట్లు, ఒక్క కాలు పూర్తిగా విరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పేద కుటుంబానికి చెందిన మల్లయ్యను హాస్పిటల్ చికిత్స ఖర్చుల నిమిత్తం ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ నాయకులను కోరుతున్నారు.

## నేడు అయ్యప్ప స్వామి ఆలయంలో గణపతి హోమం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని గౌతమీ నగర్‌లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో నేడు గణపతి హోమం నిర్వహించడం జరుగు తుందని ఆలయ చైర్మన్ గుమ్మడి కు మార స్వామి, అర్చకులు వేమారపు రామకృష్ణ శర్మ, పి.హన్మంత రావు గురుస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6.30గంటలకుగ ణపతి పూజ, పుణ్యాహవచనం, నవగ్రహపూజ, కలశస్థాపన, గణపతి హోమం, పూర్ణాహుతి, తదనంతరంఅయ్యప్ప స్వామి వారికి పంచామృతాలచే అభిషేకం, హారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని, అనంతరం ఉదయం 8గంటలకు పి.హన్మంత రావు గురుస్వామి ఆధ్వర్యంలో మాలాధారణ, మధ్యాహ్నం 12.30గంటలకు అన్నదానం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## కేసిఆర్ సభకు వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం

మరిపెడ, నవంబర్ 21, ప్రభాతవార్త

మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు మంగళవారం సిఎం సభకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో స్థానిక లక్ష్మారెడ్డి ఫంక్షన్‌హాల్ సమీపంలో బైకు-ఆటో ఢీకొని ఆటో బోల్తా పడడంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక నాయకులు వారిని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఇంటి వద్దనే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

చందుర్తి, ప్రభాతవార్త.



శాసన సభ ఎన్నికల్లో మొదటిసారిగా వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దనే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను చందుర్తి మండలంలో లింగంపేట, సనుగుల, మల్యాల గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని 36 మంది వృద్ధులు, దివ్యాంగులు, వికలాంగులు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎంపిడిఓ రవీందర్ తెలిపారు. ఇది ఇలా ఉండగా, మల్యాల గ్రామంలో అధికారులు ఏక పక్షంగా కాంగ్రెస్ వైపు ఓట్లు వేయించారని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోఇ మేడిపల్లి గ్రామానికి చెందిన పురాణం రంజిత్ రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందగా మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట గ్రామ మాజీ సర్పంచ్ ఆవుట్ల శంకర్, మల్లిఖార్జున్, గణేష్, జీవన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సువర్ణ పుష్పాలతో అష్టదళ పాదపద్మారాధన సేవ

చిల్పూర్, నవంబరు 21 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలం శ్రీబుగులు వెంకటే శ్వరస్వామి సన్నిధిలో మంగళవారం రోజున స్వామివారికి సువర్ణ పుష్పాలతో అష్టదళ పాదపద్మారాధన సేవ నిర్వహించారు.


FormatC-1

Declarationaboutcriminalcases

*(Asperthejudgmentdated25th September,2018,ofHon'bleSupremeCourtinWP(Civil)No.536of2011(PublicInterestFoundation&Ors.Vs.UnionofIndia&Anr.)*

Nameand addressofcandidate:**ADLURI LAXMAN KUMAR**

Nameofpoliticalparty :**INDIAN NATIONAL CONGRESS (INC)**
*(Independentcandidatesshouldwrite"Independent"here)*

NameofElection : **TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY 2023**

*NameofConstituency:**(22) DHARMAPURI**

I**ADLURI LAXMAN KUMAR**acandidatefortheabovementioned election, declare for public information the following details about my criminalantecedents:

(A)Pendingcriminalcases

| Sl.No. | NameofCourt | Case No. anddated | Status of case(s) | Section(s)offactsconcerned Andbriefdescription ofoffence(s) |
|---|---|---|---|---|
| 1. | **PT(PCR Court) Karimnagar** | **FIRNO.97/2019 28-04-2019** | **Examination stage** | **Section- 188, 341, 186 r/w 34 IPC** |
| 2. | **PT (JMEC Court Dharmapuri)** | **FIR NO 436/2021 04-12-2021** | **Summons served** | **Section-188, 341, r/w 34 IPC** |
| | | | | |

(B)Detailsaboutcasesof convictionforcriminaloffences

| Sl.no. | NameofCourt& date(s)oforder(s) | Descriptionofoffence(s)& punishmentimposed | **MaximumPunishmentImposed** |
|---|---|---|---|
| 1 | NA | NA | NA |

11

S/d ADLURI LAXMAN KUMAR, DHARMAPURI

# ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్న సంజయ్

కోరుట్ల, ప్రభాతవార్త



శాసన సభ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్ ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన సంజయ్ కుమార్ నిర్వహిస్తున్న ప్రచారానికి అనూహ్య స్పందన లభిస్తుంది. పట్టణంలోని 29వ వార్డులో సంజయ్‌కుమార్ సతీమణి కల్వకుంట్ల దీప్తి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కండ్ల ముందు ఉందని, కల్లబొల్లి మాటలు చెప్పే నాయకులను నమ్మకుండా అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ పక్షాన నిలువాలన్నారు. కోరుట్ల నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం, ప్రభుత్వ పథకాలను కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు పారదర్శకంగా అమలు చేసి ప్రజల మన్నన పొందారన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ మంచి డాక్టర్ వృత్తి వదిలివేసి ప్రజలకు సేవ చేసేందుకు వచ్చారన్నారు. ఏ గడపకు వెళ్లిన గులాబిమయంగా మారిందని, లోకల్ ఉండే సంజయ్‌ను గెలుపించుకోవాలని, నాన్‌లోకల్ వ్యక్తులు అవసరం లేదన్నారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి సంజయ్‌ను భారీ మెజారీటీతో గెలుపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యాటం పద్మ, మాజీ కౌన్సిలర్ గండ్ర శిల్పరావు, నాయకులు గుర్రాల ప్రవీణ్, అరుణ్, విజయ్, కిశోర్, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### సంజయ్‌కు తెలంగాణ మాదిగ హక్కుల దండోర సపోర్ట్

ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులకు దళితబంధు, గృహలక్ష్మీ, కళ్యాణలక్ష్మీ దళితుల కొరకై అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్‌కు తెలంగాణ మాదిగ హక్కుల దండోర సపోర్ట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, కనకరాజ్, బాలరామ్, భూమయ్య, లక్ష్మణ్, సత్తయ్య, స్వర్ణ, రమేష్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేరిక

పెగడపల్లి – ప్రభాతవార్త :



మండలంలోని లింగాపూర్ ఉప్పుపల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని రాజయ్య బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వోరుగంటి రమణారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోలి సురేందర్ రెడ్డి, లోక నిర్మల మల్లారెడ్డి, ఇరుగురాల ఆనందం, తాటిపాముల రాజు, రాచకొండ ఆనంద్, శంకర్, ఇరుగురాల అజేయ్, మడిగల తిరుపతి, తోడెటి లోకేష్, కాశెట్టి వీరేశం తదితరులు ఉన్నారు.ఫైల్ నేమ్ డ్డి, ఇరుగురాల ఆనందం, తాటిపాముల రాజు, రాచకొండ ఆనంద్, శంకర్, ఇరుగురాల అజేయ్, మడిగల తిరుపతి, తోడెటి లోకేష్, కాశెట్టి వీరేశం తదితరులు ఉన్నారు.

## అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌ను గెలిపించండి

పెగడపల్లి – ప్రభాతవార్త :



అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు నందగరి, వివిధ గ్రామాలలో ఇటింటా ప్రచారం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆమలు చేస్తున్న పథకాలను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్ర భాస్కర్ రెడ్డి, నారెడ్డి రాజిరెడ్డి, తిర్మని నర్సింహరెడ్డి, నేరేళ్ల గంగాధర్, తిర్మని రమణారెడ్డి, ముద్దం మల్లేశం, బోగ లక్ష్మీనారయణ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీని ఆదరించాలి

పెగడపల్లి – ప్రభాతవార్త :



మండలంలోని నంచర్ల, నందగిరి, ఆరవెల్లి, ఏడుమోటలపల్లి గ్రామాలలో మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్ అధ్వర్యంలో అడ్లూరి లక్ష్మణ్‌కుమూర్‌కు మద్దతుగా గడగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇస్లావత్ రవి నాయక్, కుంటాల అంజయ్య, గుర్రాల మురళి, సలెందుల రాజయ్య, తిరుపతిరెడ్డి, సాయిల్ల రాకేష్, లింగంపెల్లి ప్రశాంత్, కొల్లూరి కుమార్, సూర అంజి, జక్కుల తిరుపతి, సుంకరి రవి, గంగాధర్, సతీష్ గౌడ్, రామాంజనేయులు, రాయమల్లు, నవీన్ తదితరులు ఉన్నారు.

## నాకు ఓక్కసారి అవకాశం ఇవ్వండి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



తెలంగాణలో కాంగ్రెష్ పార్టీ అధికారంలోకి వస్తే అరు గ్యారెంటిలను పక్కగా అమలు చేస్తుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెష్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు అన్నారు. ప్రచారంలో భాగంగా మండంలంలోని యూసుఫ్‌నగర్, కల్లూర్, మాదాపూర్, పైడిమడుగు, జోగిన్‌పల్లి, సర్పరాజ్‌పూర్, తిమ్మయ్యపల్లె, కిషన్‌రావుపల్లె, అయిలాపూర్ గ్రామాల్లో రోడ్డు షో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు హయంలోనే కోరుట్ల నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేసారని రానున్న ఎన్నికల్లో నాకు ఓక్కసారి అవకాశం ఇవ్వండి మా నాన్నల అభివృద్ధి చేసి చూపుతానని కాంగ్రెష్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు అన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అన్ని రాష్టంలోనే అధికార పార్టీ నాయకులకే అందాయని సామాన్యలకు అందలేదన్నారు. బిఅర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు సక్రమంగా చేయలేదాన్నారు. కల్లూర్‌లోని వడ్డేర కాలనీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకోన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కోంతం రాజుం, ఎలేటి మహిపాల్, లక్ష్మన్, నసీర్, రాజరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## విద్యార్థులు పంపిన రాఖీకి ఇస్రో స్పందన

కోరుట్ల, ప్రభాతవార్త

రాఖీ పౌర్ణమి 2023సందర్భంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల






విద్యార్థులు స్వయంగా తయారు చేసిన రాఖీని ఇస్రో చైర్మెన్, చంద్రయాణ్ టీం సభ్యులకు పంపి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు పంపిన రాఖీఇన ఇస్రో బెంగుళూర్ వారు స్వీకరించి, ప్రతిస్పందనగా విద్యార్థులకు కృతజ్ఞతలు తెలుపుతూ పోస్ట్ పంపినట్లు ప్రధానోపాధ్యాయులు గడెల భూపతి తెలిపారు. నేటి విద్యార్థులు భవిష్యత్తులో అంతరిక్ష పరిశోధకులుగా ఎదిగి భారీయ అంతరిక్షం పరిశోధనకు నాయకత్వం వహించాలన్నారు. పాఠశాలకు డైరీ పుస్తకము, చంద్రయాణ్–3లాండింగ్ చిత్రం, ఇస్రో చేసిన పరిశోధన కరపత్రం ఇస్రో బెంగుళూర్ వారు పంపిన పోస్టులో ఉన్నాయి. కాగా పాఠశాల విద్యార్థులు మనుజ్యోతి, కీర్తన, ఇందుప్రియ, నందిని, రమణి, ఉషశ్రీలను ఎంఈఓ గంగుల నరేశం, సైన్స్ ఉపాధ్యాయుడు చావ్లా లక్ష్మీనారాయణ, చందా నాగరాజులతో పాటూ పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో లిటిల్ జీనియస్ విద్యార్థికి సర్టిఫికేట్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

మెదక్ జిల్లాలో నవంబర్ 15నుండి 17వరకు జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు నిర వ్రహించారు. అందులో కోరుట్లలోని లిటిల్ జీనియస్ హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి కొరవేని విఘ్నేష్ అండర్ –14ఖోఖో విభాగంలో పాల్గొని పార్టిస్పేషన్ సర్టిఫికేట్ పొందాడు. కాగా విద్యార్థి విఘ్నేష్‌ను పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్, ప్రిన్సిపాల్స్ రాధాకృష్ణ, వినోద, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో సంఘం భవన ఆవరణలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవమును మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో గంగపుత్రుల జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేసి సంబురాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి కులానికి సంఘ భవనాలు

**బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి**
**వైద్యులు సంజయ్‌కుమార్‌ను గెలిపించాలి**
**జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ**
**జి.రాజేశంగౌడ్,ఎమ్మెల్సీ ఎల్.రమణ**



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే ప్రతి కుల సంఘానికి భూమితో పాటు భవనాలు నిర్మించామని జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ రాజేశంగౌడ్, ఎల్. రమణ పేర్కొన్నారు. బిఎన్ గార్డెన్ నందు మంగళవారం నిర్వహించిన నాయి బ్రాహ్మణ సంఘం ఆత్మీయుల సమ్మేళనంలో ముఖ్య అతిథిగా జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జీ రాజేశంగౌడ్,ఎమ్మెల్సీ ఎల్. రమణ, యువ నాయకులు ఎల్. కార్తీకేయ, నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు మానాల కిషన్, టౌన్ అధ్యక్షులు రాచర్ల విజయ్, ప్రధానకార్యదర్శి గంగిపెల్లి వేణుమాదవ్, ఉపాధ్యాక్షులు బండి గంగారాం, సహ కార్యదర్శి మూడపల్లి మధుసూధన్, నాయిబ్రాహ్మణ సంఘు కార్యకర్తలు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు. జగిత్యాల నియోజకవర్గ అభ్యర్థి డా. సంజయ్ కుమార్‌ను కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జగిత్యాల ఇంచార్జీ రాజేశంగౌడ్ కోరారు. నాయిబ్రాహ్మణ కోసం 250 యూనిట్ల కరెంటు ఉచితంగా అందజేసిన ఏకైక గవర్నమెంట్ అని తెలియ చెప్పారు. హైదరాబాద్‌లో ప్రతి ఒక్క కులానికి స్థలాలను ఇచ్చి భవనాలకు నిర్మించడానికి ఆర్థి కంగా అందజేసిన మొట్టమొదటి టిఆర్ఎస్ గవర్నమెంట్ అందుకే ఇంకా అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# 70 ఏండ్లు పాలించింది కాంగ్రెస్,బిజెపిలే కానీ అభివృద్ధి చేయడంలో విఫలం

**పదేండ్ల బిఆర్ఎస్‌లో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు**

**కార్నర్‌మీట్‌లో జగిత్యాల**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్‌కుమార్**

సారంగాపూర్,ప్రభాతవార్త :





జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం పలు గ్రామాల్లో కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరించి కారుగుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అన్నారు. పలు గ్రామాల్లోని 50 మంది యువకులు బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం జై సంజయ్ అన్న పాటల సిడిని ఆవిష్కరించారు. గత ప్రభుత్వాలు సర్కార్ దవఖానాలు, బడులను చాలా నిర్లక్ష్యం చేశాయని, కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మౌళిక వసతులు కల్పించామని అన్నారు. కరెంటు 24 గంటలు ఇస్తున్నామని, చెరువులను బాగుచేసుకున్నామని, రోళ్లవాగు 99 శాతం పూర్తి చేశామని అన్నారు. 2014లో జీవన్‌రెడ్డికి బిఆర్ఎస్ సర్కార్ ప్రతి సంవత్సరం రూ. 3 కోట్లు నిదులిచ్చిందని, ఈ డబ్బులతో ఎక్కడ పనిచేసిండు...ఏ నియోజకవర్గానికి ఏం చేసిండో చెప్పాలన్నారు. బిఆర్ఎస్ మరోమారు అధికారం చేపట్టాక అందరికీ దళితబంధు, బిసి బంధు అందిస్తానని అన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్ తదితరనాయకులు పాల్గొన్నారు.

# ఓట్ల కోసం వచ్చే నాయకులను ప్రశ్నించండి

గోదావరిఖని, ప్రభాతవార్త.




ఓట్ల కోసం వచ్చే నాయకులను సమస్యలపై ప్రజలు ప్రశ్నించాలని పౌర హక్కుల సంఘం సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి అన్నారు. గోదావరిఖనిలోని స్థానిక తీన్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు ఓట్ల కోసం వచ్చే నాయకులను సమస్యలపై ప్రజలు ప్రశ్నించాలని కరపత్రాన్ని మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దశాబ్ద పాలనలో 1975 నాటి ఎమర్జెన్సీని మించి అప్రకటిత ఎమర్జెన్సీ అమలు చేస్తూ, ప్రజాస్వామిక విలువలను కాలరాస్తూ, ప్రజలకు అండగా ఉన్న ప్రశ్నించే గొంతులకను అణిచివేస్తుందని అన్నారు. ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అధికార ప్రభుత్వాలకు చెందిన నాయకులు ఓట్ల కోసం వస్తున్నారని, వారిని ప్రజలు ప్రశ్నించాలని అన్నారు. కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్, నాయకులు నార వినోద్, బొడ్డుపల్లి రవి, బాలసాని రాయ్య, మార్వాడి సుదర్శన్, ముడిమడుగుల మల్లన్న, కొత్తూరి రవీందర్, పోగుల శేఖర్, గసికంటి నర్సయ్య, వెంకన్న, డాక్టర్ జీవి ప్రసాద్ తదితరులున్నారు.

# కనగర్తిలో పందుల బెడద

**- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మండలంలోని కనగర్తి గ్రామంలో పందులు విచ్చలవిడిగా తిరుగుతూ చేతికి వచ్చిన ధాన్యాన్ని నాశనం చేస్తున్న గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదు. ఆరుగాలం పండించిన పంట చేతికి వచ్చిన తరువాత పందుల విహారంతో ధాన్యంను మేస్తూ నష్టపరుస్తున్నాయని గ్రామ ప్రజాప్రతినిధులకు, అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. చిన్న పిల్లలు ఆడుతున్న సమయంలో పందుల గుంపు వస్తుండటంతో దాడి చేస్తాయని చిన్నారుల తల్లిదండ్రులు భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టిలో ఉంచుకొని పందుల బెడద నుంచి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# జగిత్యాల వార్త

## కొప్పుల ఈశ్వర్ మళ్లీ గెలవాలని కొండగట్టులో ముడుపు కట్టిన యువకులు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను మరొకసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయంలో ముడుపులు కట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎల్లవేళలా కృషిచేస్తూ అహర్నిశలు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న కొప్పుల ఈశ్వర్ మరోసారి భారీ మెజార్టీతో గెలుస్తున్నారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పడాల జలేంధర్, ప్రజాసంఘాల జెఎసి జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్‌రెడ్డి, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు కోమల జలేంధర్, తెలంగాణ మాదిగ ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ దావుల రాకేష్‌కుమార్, కలకోట సత్యం, తడగొండ పవన్‌కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన జగిత్యాల విద్యార్థులు

**- 36 పథకాలు సాధించిన జిల్లా క్రీడాకారులు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 9,10 తేదిలలో నిర్వహించిన 33వ జాతీయస్థాయి కరాటే పోటీలలో వివిధ రాష్ట్రాలకు చెందిన 3000 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో జగిత్యాల ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీకి చెందిన 20 మంది క్రీడాకారులు పాల్గొని 36 పథకాలు సాధించారని జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ కరాటే- డో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు కటా, కుమితే (ఫైట్) సబ్ జూనియర్, జూనియర్, క్యాడేట్, సీనియర్ బాలుర విభాగాల్లో పాల్గొన్న జగిత్యాల క్రీడాకారులు మున్నా, సహర్షలు మొదటి స్థానంలో నిలవగా శృతి, లాస్యశ్రీ సాయిచరణ్, ద్వితీయ స్థాయిలో స్నేహర్షిత, శ్రీజ, రిషిక, అక్షయ, మేధశ్రీ, అన్విత, అశ్వథామ, శ్రీచరణ్, అఖిల్, అగ్రజీత్, చైతన్య, చరణ్, అఖిలేష్, శమంత్‌పలు పథకాలు సాధించినట్లు వివరించారు. పథకాలు సాధించిన విద్యార్థులను సినిహీరో సుమన్, ఛీఫ్ ఆర్గనైజేషన్, రాజు, కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఈ శ్రీనివాస్, చైర్మన్ వసంత్‌కుమార్, సీనియర్ మాస్టర్ ఎం. లింగయ్య, జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్, అనంతుల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి

**మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళల్లా ముందుకు సాగయని తెలపుతూ మళ్ళీ రాష్ట్రంలో, నియో జకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అదికారం లోకి వస్తుందని తెలుపు తూ కా ంగ్రెస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావుకు ఓటు వేసి భారీ మెజా ర్టీతో గెలిపించాలని కోరు తూ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డా.బెజ్జారపు శ్రీనివాస్ పట్టణంలోని పలువార్డులలో మంగళవారం జువ్వాడి నర్సింగరావు సతీమణి జువ్వాడి రజినితో కలిసి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు డా.బెజ్జారపు శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన 6 గార్యంటీలను ప్రజలకు వివరించి గెలిచాక ఖచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. రోజురోజుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అవినీతి, ఆరాచాకాలను ప్రజలు గుర్తించి కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని జువ్వాడిని బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమొరెడ్డి లింగారెడ్డి, బెజ్జారపు రమాదేవి, నితిష్, రాంప్రసాద్, అందె మారుతి, భవాని, తదితరులు పాల్గొన్నారు.

# నా కొడుకుకు మీ అందరి ఆశీర్వాదం కావాలి

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

**మెట్‌పల్లి – ప్రభాతవార్త :**
నా కొడుకు డా.కల్వకుంట్ల సంజయ్‌ను మీ అందరూ ఆశీర్వాదించి గెలిపించాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు కోరారు. మంగళ వారం పట్టణంలో జరుగుతున్న వారసంతాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వ్యాపారులతో పాటు ప్రజలను ఎమ్మెల్యే అభ్యర్థి:చారు. కోరుట్ల నియోజకవర్గంలో అందరి ఆశీర్వాదాలతో ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానాని రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కోరుట్ల నియోజకవర్గంలో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేశానని తెలిపారు. డాక్టర్ కల్వ కుంట్ల సంజయ్‌ని గెలిపిస్తే కోరుట్ల నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందు తుందని ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి సంజ య్‌ను గెలిపించాలని కోరా రు. ఆయన వెంట బిఆర్ ఎస్ నాయకులు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా, జిమ్ జావిద్, ముంజ సత్య నారాయణ, బర్ల అర్జున్, ఫరూక్, ఆరిసె మురళి, ఆనంద్‌గౌడ్, లింగంపల్లి సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మ చెక్‌పోస్టు వద్ద వాహనాల విస్తృత తనిఖీ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో గంభీరావుపేట మండలం పెద్దమ్మ చెక్‌పోస్టు వద్ద మంగళవారం ఎక్సైజ్ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. కామారెడ్డి–సిరిసిల్ల జిల్లా పరిహద్దు కావడంతో ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సిబ్బంది తనిఖీలు చేపట్టారు. అంతర్ జిల్లా చెక్‌పోస్టు ద్వారా గుడుంబా ముడిసరుకులైన బెల్లం, పటిక రవాణా జరిగే అవకాశం ఉందని సిబ్బంది ఎప్పటీకప్పుడు అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఇతర రాష్ట్రాల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి ఇతర రాష్ట్రాల మద్యం, నిషేధిత గంజాయి రాకుండా అరికట్టాలని కోరారు. దారిన వెళ్లే పలు వాహనాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో చెక్‌పోస్టు ఎస్సై లక్ష్మయ్య, జగన్, రామాచారి, ఫారెస్టు అధికారి రమేష్, రవీందర్, మల్లేష్‌లు పాల్గొన్నారు. వాహనాల తనిఖీలో ఏలాంటి పదార్థాలు దొరకలేదరి సీఐ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## నర్సంపేట నియోజకవర్గానికి 354 బ్యాలెట్ యూనిట్ల కేటాయింపు

**నర్సంపేట, నవంబర్ 21, ప్రభాతవార్త**
నర్సంపేట నియోజకవర్గ బ్యాలెట్ యూనిట్ మొదటి సప్లమెంటరీ ర్యాండ్‌మైజేషన్ పూర్తిచేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు నర్సంపేట నియోజకవర్గ మొదటి సప్లమెంటరీ ర్యాండ ్మైజేషన్ కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పీ.ప్రావీణ్య వివిధ రాజకీయ పార్టీ నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ 103 నర్సంపేట నియోజకవర్గానికి రెండవ బ్యాలెట్ యూనిట్ అవసరం ఉన్న నేపథ్యంలో మొదటి విడుత సప్లమెంటరీ ర్యాండ్ మైజేషన్ వివిధ రాజకీయ పార్టీ నాయకులు సమక్షంలో పూర్తి చేసి 354 బ్యాలెట్ యూనిట్లు కేటాయించారు.నర్సంపేట రిటర్నింగ్ అధికారి కృష్ణవేణి, పార్టీ ప్రతినిదులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి మాజీ గ్రామశాఖ అధ్యక్షులు ఇట్యాల బాపురావు, గైశెట్టి రమేష్, ఇట్యాల వంశీ, కృష్ణ, కొట్టే రాజన్న, గైశెట్టి తిరుపతి రావు, తాళ్లపల్లి తిరుపతి, కొట్టే కనుకయ్య, కొట్టే కిషన్, కొట్టే రాజేశం, రాపోలు మల్లయ్య, యాదగిరి కుమార్, గాండ్ల సమ్మయ్య, యాదగిరి పురుషోత్తం, కందునూరి కనుకయ్య, కుమార్, సంపత్, శ్రీధర్, అజయ్, మనోహార్ లు పెద్దపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాసరి మనోహార్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా పెద్దపల్లిలోని బిఆర్ఎస్ పార్టీ అధిక మెజార్టీతో గెలవడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి గంట రాములు, సర్పంచ్ కోట దామోదర్ రెడ్డి, ఆది రమేష్, ఇట్యాల శ్రీనివాస్, దాసరి కుమార్, నాగరాజు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ మండల యూత్ నాయకుడికి పెద్ది శుభాకాంక్షలు

**ఖానాపురం, నవంబర్ 21, ప్రభాతవార్త**
ఖానాపురం మండల కేంద్రానికి చెందిన మండల యూత్ నాయకుడు వడ్డె వెంకటేష్ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. పుట్టిన రోజు వేడుకల్లో ఖానాపురం ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ఖసోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేష్, యూత్ నాయకుడు గంగాపురం పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## పెద్దాపూర్ గురుకుల విద్యార్థుల సభక్తిపూర్వమైన కార్తీక వనభోజనం

**మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :**
మండలంలోని పెద్దాపూర్ క్యాంప్‌లోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయము, జూనియర్ కళాశాలకు సంబందించిన 640 మంది బాలురు, అధ్యాపక బృందం అంతా కలిసి రామారావుపల్లి గ్రామంలో మంగళవారం వనభోజనంనకు భక్తి పూర్వకంగా వెళ్ళారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తిన ప్రదర్శించే పాటలను పాడి జానపద నృత్యాలను సందడిగా చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె.విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులకు మానవీయ నైతిక విలువలను వివరించారు. 1983లో స్థాపించిన నాటి నుండి ఇప్పటి వరకు వనభోజనం పేరిట ఎక్కడికి వెళ్ళలేదని 40సం.లలో కార్తీకమాస వనభోజనం ఇదే మొదటిసారని తెలిపారు.అలాగే ప్రముఖ పద్మకవి, ప్రధానవక్త బి.వెంకట్ మాట్లాడుతూ కార్తీక మాసం శివకేశవుల అతిపావన మాసమని తెలిపారు. సుందర ప్రకృతిదృశ్యాలు మనసును ఉత్తేజపరుస్తాయని తెలిపారు. కార్తీకమాస దీపాలను వెలిగించటము సమాజమునకు మంచి శ్రేయస్సు కల్గుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ హెచ్ఎం నిర్మల, ఉపసంక్షేమాధికారిణి దీప్తి, గృహాధిపతులు మహిపాల్‌రెడ్డి, సరిత, ప్రశాంతి, కృష్ణబాబు, కిషోర్, మధునయ్య, రాజ్యలక్ష్మి, సుధాకర్, బి.శ్రీనివాస్, అనిల్, జ్యోత్స్న, ఉపాధ్యాయులు మధు, షణ్ముఖీ, నీరజ, ఉపన్యాసకులు నాగరాజు, రాజశేఖర్, మహేష్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## 48వ డివిజన్‌లో కోరుకంటి ఉజ్వల ప్రచారం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



రామగుండం ఎమ్మెల్యేగా కోరుకంటి చందర్‌కు మరోసారి అవకాశం ఇవ్వాలని, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ రామగుండం కార్పొరేషన్ 48వ డివిజన్‌లో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కుమార్తె కోరుకంటి ఉజ్వల ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలను కలుసుకుంటూ ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్, కో ఆప్షన్ సభ్యురాలు తానిపర్తి విజయలక్ష్మి, నాయకులు బెందే నాగభూషణం, నూనె ఓదెలు, నాని, ఓదెలు, ప్రతాప్, సతీష్, లక్ష్మణ్ రావు, చిదురాల అశోక్, లక్ష్మీనారాయణ రెడ్డి, భాస్కర్, ఓదెన్న, లింగయ్య, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టును తనిఖీచేసిన జిల్లా ఉప ఎన్నికల అధికారిణి

**జనగామ, నవంబరు 21 ప్రభాతవార్త :**
జనగామ జిల్లా పెంబర్తిలోని కౌంటింగ్ కేంద్రం, పోలీస్ చెక్‌పోస్టును జిల్లా ఉప ఎన్నికల అధికారిణి సుహాసిని తనిఖీచేశారు. మంగళ వారం పెంబర్తిలోని కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించిన అనంతరం చెక్ పోస్టును తనిఖీచేసి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశాల మేరకు జిల్లాలో ఎన్నికల విదులు పకడ్బందీగా నిరం తరం షిఫ్టుల వారీగా సిబ్బందిని నియమించి ఎన్నికల నిబంధనల ప్రకారం చెక్‌పోస్టులను నిర్వహించడం జరుగుతుందన్నారు.

# బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి**

జూలపల్లి,ప్రభాతవార్త :



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు మూడోసారి భొంగపాటేనని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి స్పష్టం చేశారు. జూలపల్లి మండలం కాచాపూర్,కీచులాటపల్లి గ్రామాలలో మంగళవారం రోజున గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను,నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. అనంతరం మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారని ప్రజలు మరోసారి నమ్మి ఓట్లు వేస్తార న్నారు. మూడోసారి ముఖ్య మంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని, పెద్దపల్లి లో సైతం గులాబీ జెండా ఎగురుతుందన్నారు. వారంటీ లేని పార్టీ ఆరు గ్యారెంటీలు ఇచ్చినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోని తెలంగాణ నవంబర్ వన్ స్థానంలో ఉందని,ప్రపంచంలో ఎక్కడా కూడా కేసీఆర్ అందిస్తున్న పథకాలు లేవన్నారు.రైతుబంధు,రైతు బీమా,కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్,దళిత బంధు,బీసీ బంధు,మైనార్టీ బంధు,కేసీఆర్ కిట్టు,జిల్లాకు ఓ మెడికల్ కాలేజీ వంటివి ఒక్కటి కూడా కాంగ్రెస్,బిజెపి పాలిత రాష్ట్రాల్లో లేవన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ప్రజలు అండగా నిలవాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్,ఎంపీపీప కూసుకుంట్ల రమాదేవి,జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్,మండల పార్టీ గౌరవాధ్యక్షులు కంది చొక్కారెడ్డి,వైస్ ఎంపీపీ మొగురం రమేష్,వైస్ చైర్మెన్ కంది మల్లారెడ్డి,అనుబంధ సంఘాల అధ్యక్షులు కత్తెర్ల శ్రీనివాస్,తమ్మడవేణి మల్లేశం,లక్ష్మీ నర్సయ్య, సర్పంచ్ కొత్త శకుంతల రవి,ఎంపీటీసీ పల్లె స్వరూప ప్రసాద్,మెండే తిరుపతి,ఉపసర్పంచ్ గండు మల్లారెడ్డి,మండల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,భారత రాష్ట్ర సమితి ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం వడుకాపూర్ గ్రామంలో మంగళవారం రోజున పెద్దమ్మ తల్లి దేవాలయంలో ముదిరాజ్ కులస్థులు ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ జెండా ఎగరవేసి తమ కులదైవం అయినా పెద్దమమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ జూలపల్లి మండల అధ్యక్షులు జెట్టి సతీష్ మాట్లాడుతూ ఈ తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులందరూ కూడా ఐక్యమత్యంతో ఉండి తమ హక్కులను సాధించుకోవడానికి పాటు పడాలని,విద్య, ఉద్యోగం ఆర్థికం రాజకీ యంగా ఎదగాలని ముదిరాజ్ బిడ్డలందరూ కూడా ఉన్నత స్థాయికి రావాలని తమ జాతిని కాపాడుకోవడానికి ముదిరాజ్ బిడ్డలందరూ కంకణ బద్దులై తమ జాతి కోసం పనిచేయాలని తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులను అణిచివేతకు గురి చేస్తున్నారని, ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులను బిసిడి నుండి బీసీ ఏ గా జీవో ఇచ్చారని కానీ కొన్ని దుష్ట శక్తులు ఆ జీవోను అడ్డుకొని ముదిరాజులకు అన్యాయం చేశారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముదిరాజుల బిడ్డల భవిష్యత్తు బంగారు మయం అవుతుందని అనుకుంటే ఇంకా అందకారం అయిందని తెలిపారు. ఈ తెలంగాణ ప్రభుత్వాన్ని ఎన్నోసార్లు వేడుకున్నా తమను లెక్క చేయలేదని దీనివల్ల మొన్న రాసిన గ్రూపు పరీక్షల్లో తమకు మెరిట్ మార్కులు వచ్చినా గాని ఉద్యోగాలు రాక తమ భవిష్యత్తును కోల్పోయారని ఆయన తెలియజేశారు. ఈ విధంగా మన మీద మన జాతి మీద దాడులు జరుగు తున్నాయి. కాబట్టి ఈ దాడులను ఎదుర్కోవాలంటే మనం ముదిరాజులు అంతా కూడా ప్రపంచవ్యాప్తంగా,రాష్ట్ర వ్యాప్తంగా ఐక్యమత్యంతో పోరాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ గ్రామశాఖ అధ్యక్షులు కనకట్ల స్వామి, కోశాదికారి తీగల రమేష్,డైరెక్టర్లు జెట్టి రాజయ్య, కనకట్ల శ్రీనివాస్,జెట్టి వెంకటేశం, ముదిరాజ్ కులస్థులు దావర్ల రాజయ్య, జెట్టి సంపత్,ముత్యాల కనకయ్య, కనకట్ల తరుణ్,జెట్టి సతీష్,ముదిరాజ్ కులస్థులు పాల్గొన్నారు.

# దాసరి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

ఎలిగేడు,ప్రభాతవార్త :



పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మంగళవారం ఎలిగేడు మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ కవ్వంపల్లి లక్ష్మీ దుర్గయ్యల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా అర్హులైన మహిళలకు 3000 రైతు సంక్షేమం కోసం రైతుబంధు 16 వేల పెంపు గ్యాస్ సిలిండర్ 400 కి అందజేస్తుందన్నారు. అభివృద్ధి ప్రదాత పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

# ఈ నెల 25న వేములవాడకు యుపి సిఎం యోగి

వేములవాడ, ప్రభాతవార్త.



ఈ నెల 25న వేములవాడకు ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ వస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ తెలిపారు. తెలంగాణలో బిజెపి పాగా వేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తుంది. ఈ నేపథ్యంలో బిజెపి అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు తరుపున వేములవాడలో బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. యోగి రాక సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టనున్నారు. హెలిప్యాడ్ నుంచి బహిరంగ సభ స్థలం వరకు 5వేల మందితో భారీ ర్యాలీగా వెళ్లనున్నారు.

# ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని క్యాలెండర్ ఆవిష్కరణ

జనగామ టౌన్, నవంబరు 21 ప్రభాతవార్త :

జనగామ జిల్లా నాయీబ్రాహ్మణసంఘం కేంద్ర కార్యాలయంలో ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని సంఘం సభ్యులు క్యాలెండర్ ఆవిష్కరించారు. మంగళవారం జనగామ జిల్లాకేంద్రంలోని నాయీబ్రాహ్మణ సంఘం కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాయీబ్రాహ్మణ కులదైవం ధన్వంతరి జయంతి సందర్భంగా గ్రామ గ్రామాన ధన్వంతరి విశిష్ఠత తెలిసేలా, ఆయుర్వేద వైద్యంలో అంతర్భాగంగా ఉన్న పారా మెడికల్ పనితనాన్ని మంగళవారు చేసే పనిలో ఉందనేది సమాజానికి చాటిచెప్పేలా ప్రతీ షాపులో నాయీబ్రాహ్మణులు సామాజిక వైద్యులు అనే క్యాలెండర్ ఉండాలని క్యాలెండర్ ఆవిష్కరించినట్లు సంఘం సభ్యులు తెలిపారు.

## రాజన్న సిరిసిల్ల వార్త

# బ్యాలెట్ యూనిట్ ర్యాండమైజేషన్ పూర్తి

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త ః



సిరిసిల్ల,వేములవాడ అసెంబ్లీ ని నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల నిర్వహణ జిల్లాకు అదనంగా కేటాయించిన 384 లు బ్యాలెన్స్ బ్యాలెట్ యునిట్‌లు 384 మొత్తం 768 బ్యాలెట్ యూనిట్‌లకు ర్యాండమైజేషన్ మంగళవారం సమీకృత కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్వర్యంలో నిర్వహించారు.గుర్తింపు పోందిన పార్టీల సమక్షంలో సిరిసిల్లకు 359 బ్యాలెట్ యూనిట్‌లు,వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంకు 325 బ్యాలెట్ యూనిట్‌లను కేటాయించారు.

# మహిళ సెలక్షన్ ట్రయల్స్

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త ః

జిల్లా స్థాయి మహిళల కబడ్డీ సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తిరుపతి ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా తిరుపతి మట్లాడుతూ ఈ నెల 26న జిల్లా స్థాయి కబడ్డీ సెలక్షన్ నిర్వహించడం జరుగుతందని వారిని డిసెంబర్ లో రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.ఈ అవకాశన్ని క్రీడా కారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సెలక్షన్ ట్రయల్స్ పాల్గొనే వారు 75కిలలో బరవు ఉండాలని అన్నారు. పత్తిపాక వీది సిద్దార్థా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మధ్యాహ్యాం 2గంటలకు నిర్వహించడం జరగుతుందని అన్నారు. క్రీడాకారులు గంట ముందు పిఈటి మదన్‌కు పేర్లను అందించగలరని అన్నారు.

# కల్వచర్లలో అవగాహన సదస్సు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కల్వచర్ల గ్రామంలో ఎస్సై కటికే రవిప్రసాద్ ఆద్వర్యంలో ఎన్నికల నియమావళి గురించి ప్రజలకు,యువతకు మరియు రాజకీయ వ్యక్తులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అందరిని ఉద్దేశించి రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో అందరూ శాంతియుత వాతావరణంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా,ఎన్నికలు సజావుగా జరిగే విధంగా తోడ్పడాలని తెలిపారు.ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా శాంతి భద్రతలను కొనసాగించుటకు అందరు సహకరించాలని తెలియజేసారు.ఎవరికైన అసాంఘీక కార్యకలాపాల గురించి తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు.

# అనుమతి లేకుండా పోస్టర్లు అంతికించకూడదు

నర్సంపేట, నవంబర్ 21, ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా పార్టీల అభ్యర్థుల గుర్తులు, ఫోటోలు అట్టించకూడదని స్థానిక ఎస్ఐ చరణ్ తెలిపారు. ప్రైవేటు సంస్థలు పాఠశాలల ప్రహారీ గోడల మీద విద్యుత్ స్థంబాలకు ఎలాంటి వాల్‌పోస్టర్లు అట్టించకూడదని ప్రైవేటు వ్యక్తులకు సంబందించిన గోడలపై అతికిస్తే వారి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల నియమావళిని అందరు పాటించాలని తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

# హామీలను విస్మరించిన బిఆర్ఎస్ కు ఓటు అడిగే హక్కు లేదు

**- ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రియంబర్స్‌మెంట్ కాంగ్రెస్ ఘనతే..**
**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:** హామీలను అమలు చేయడం మరిచిన బిఆర్ఎస్ కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం జమ్మికుంట మండలంలోని మాచనపల్లి, జగ్గయ్యపల్లి, పెద్దంపల్లి గ్రామాల్లో, జమ్మికుంట పట్టణంలోని 15వ వార్డు కేశవపూర్‌లో, జమ్మికుంట కొత్త పత్తి మార్కెట్ ఏరియా, హుజురాబాద్ మండలంలోని దమ్మక్కపేట, ఇప్పల్ నర్సింగాపూర్, కాట్రపల్లి, హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పాతవాడ, రైస్‌మిల్లు చౌరస్తా ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో దేశం సస్యశ్యామలంగా ఉన్నదని ఆయన అన్నారు. ముఖ్యంగా మహిళలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాలక్ష్మి పథకంతో పాటు ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ప్రతి మహిళకు రూ. 2500 నగదు, రూ. 500 లకే గ్యాస్ అందిస్తామని తెలిపారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ, రాష్ట్రంలోని ప్రజలందరికి ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వైద్యం అందించడంతో పాటు విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తామని తెలిపారు. ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షలతో ఇళ్ళ నిర్మాణం చేపడతామని తెలిపారు. మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం ద్వారా రైతులకు, కౌలు రైతులకు ఎకరాకు 15వేలు, వ్యవసాయ కూలీలకు 12వేలు, వరి క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్, యువ వికాస పథకం ద్వారా విద్యర్థులకు ఐదు లక్షల విద్య భరోసా రుణం, చేయూత పథకం ద్వారా 4000 పింఛన్ అందిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను కాపీ చేసి పింఛన్లు పెంచేస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వం చెప్తుతుందని, ఉన్న పింఛన్లు సమయానికి ఇవ్వడం లేదని, కానీ కొత్త పింఛన్లు ఇస్తామని హామీ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కానీ ఈ ప్రభుత్వం 10 ఏళ్ళ పాలనలో యువతకు మొండి చేయి చూపిందని, నోటిఫికేషన్ వేస్తూ రద్దు చేస్తుంది తప్ప వాటిని నిర్వహించడం లేదని, గ్రామాల్లో ఉంటున్న యువత అప్పులు చేసి మరి కోచింగ్ సెంటర్లకు వెళితే నోటిఫికేషన్ రద్దుతో ఉద్యోగాలు లేక కూలీలుగా మారుతున్నారని, కొందరు మద్యంకు బానిసై కుటుంబాలను ఇబ్బందులు పెడుతున్నారని వాఖ్యనించారు. రాష్ట్రంలో మద్యం షాపులను పెంచి ఆస్తులను కూడగట్టుకున్నారే తప్ప నిరుద్యోగుల సమస్యలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ ఇంట్లో ఒక ఎమ్మెల్యే ఉన్నట్లే అని అన్నారు. యువతకు అండగా నిలిచి ఈగ కూడా వాలనివ్వకుండా ఉంటానని భరోసా కల్పించారు. ఉప ఎన్నికల్లో గెలిచి మూడేళ్ళు గడుస్తున్న హుజురాబాద్ కు ఏం చేయలేదని, కనీసం తన సొంత మండలం పైన కమలాపూర్ మండలంలోని ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని సైతం పూర్తి చేయలేదని పరిస్థితిలో ఈటల రాజేందర్ ఉన్నారని అన్నారు. వేయికోట్ల నిధులతో హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని మాటలు చెబుతున్నా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో ఎవరు ఆపారని అన్నారు. ప్రశాంతంగా ఉన్న హుజురాబాద్ లో రౌడీయిజం, అరాచకాలు, గన్ కల్చర్ పెరిగిపోయిందని అన్నారు. వ్యాపారులు భయబ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. వ్యాపారులకు స్వేచ్ఛ ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. వ్యాపారులకు అండగా ఉంటూ వారి అభివృద్ధితో పాటు హుజురాబాద్ ను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వానికి ఎన్నికల్లో చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, ప్రతియేటా వంద కోట్ల రూపాయల తెచ్చిన ఇప్పటికి వెయ్యి కోట్ల రూపాయలు అయ్యేవని, బిఆర్ఎస్ నేతలు అభివృద్ధి చేస్తామంటే మేమన్న వద్దన్నమా..? అని ప్రణవ్ బాబు ఎద్దేవ చేసారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. యువతి, యువకులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు డిజిటల్ లైబ్రరీలతో పాటు, స్టడి సెంటర్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని మాటలు చెబుతున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఇందక ఎందుకు చేయలేకపోయారని సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సింగిల్‌విండో అధ్యక్షుడు కౌరు సుగుణాకర్ రెడ్డి, యాల్లా రాజేశ్వర్‌రెడ్డి, పుల్లూరి కిరణ్, అఫ్సార్, కర్ర భగవాన్‌రెడ్డి, చింతల శ్యాంసుందర్‌రెడ్డి, పుల్లూరి సదానందం, గూడెపు సారంగపాణి, మొలుగూరి సదయ్య, పర్లపల్లి నాగరాజు, పలు గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**ధర్మపురి,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, చేసిన అభివృద్ధిని చూసి తిరిగి భారాసాకు ఓటు వేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ధర్మపురి మండలం తుమ్మెనాల, ధర్మారం మండలంలోని కొత్తపెల్లి గ్రామంతో పాటు ఇతర గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు అడగకపోయినా ముఖ్యమంత్రి కెసిఆర్ పేద ప్రజల అవసరాలను గుర్తిస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలుచేశారని, ఒకవేళ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు అటుకెక్కుతాయని విమర్శించారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి జాగ్రత్తగా ఓటు వేయాలని, ఓటువిలువ ఎంతో విలువైందని అన్నారు. ఈ సందర్భంగా తుమ్మెనాల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డు సభ్యులు అప్పాల బుచ్చయ్య, బిజెపి పార్టీకి చెందిన అప్పాల మధుకర్‌లు, ధర్మారం మండలంలో బంజారా నాయక్ యూత్ అధ్యక్షుడు అజ్మీరా తిరుపతినాయక్‌తో పాటు కొందరు యువకులు బారాస పార్టీలో చేరగా, మంత్రి కొప్పుల ఈశ్వర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో బారాసా ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలోకి వచ్చిన వెంటనే మంథనిలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తాం

**- ఆరుగ్యారెంటీలతో పేదవారికి అండగా ఉంటాం**
**- పలిమెల మండలంలో శ్రీధర్‌బాబుకు ప్రజల బ్రహ్మరథం - కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు**



**మంథని - ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మంథని నియోజకవర్గానికి మెడికల్ కళాశాల ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారెంటీ పథకాలను పేద ప్రజలకు అండగా ఉంటామని మంథని కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నియోజకవర్గంలోని పలిమెల మండలంలోని లెంకలగడ్డ, పంకెన, మోదేడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరుగ్యారెంటీలను అమలు చేసా_మన్నారు. అదేవిధ:గా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తుందని అదేవిధంగా ఆరుగ్యారెంటీ పథకాలతో ప్రజలకు అండగా ఉంటుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతుందని కెసిఆర్ మాయ మాటలను ప్రజలు మరోసారి నమ్మి మోసపోవద్దని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పాలనలో నిత్యవసర దరలు ఆకాశాన్ని అంటాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో రూ. 185కే అమ్మ హస్తం పేరుతో నిత్యవసర సరుకులు అందించామన్నారు. రేషన్‌షాపు కేవలం బియ్యం దుకాణంగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రేషన్‌షాపుల్లో సన్నబియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందిస్తామన్నారు. అర్హులందరికి రేషన్‌కార్డులు పార్టీలకు అతీతంగా అందిస్తామన్నారు. పలిమెల మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కల్పించటం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయటం జరుగుతుందన్నారు. మహిలక్ష్మి పథకం ద్వార ప్రతి మహిళలకు నెలకు రూ. 2,500, రైతు భరోసాకింద రూ.2లక్షలు రుణమాఫీ, ఎకరానికి రూ. 15వేలు, కౌలు రైతుకు రూ.12వేలు వరిపంటకు రూ.500 బోనస్ అందించటం జరుగుతుందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా మహిళలు ప్రయాణం చేసేవిధంగా చూస్తామన్నారు. అదేవిధంగా ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచితం అందించటం జరుగుతుందన్నా వారికి ఇంటిస్థలంతో పాటు ఇల్లు నిర్మాణం కోసం రూ.5లక్షలు అందించటం జరుగుతుందన్నారు. ఉద్యమకారులకు ఇంటిస్థలం, యువవికాసం కింద విద్యార్థులకు రూ.5లక్షల వరకు భరోసా కార్డును అందిస్తుందన్నారు. మంథని నియోజకవర ంలో ప్రభుత్వం లక్షకోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుద్వార మంథని ప్రాంత ప్రజలు అనేక విధాలుగా నష్టపోయారని ముఖ్యంగా రైతులు తమ భూములు కోల్పోయి నష్టపోయారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే కాళేశ్వరం ప్రాజెక్టుతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పచ్చగున్న తెలంగాణలో చిచ్చుపెట్టేలా ఆంధ్ర పార్టీల కుట్రలు

**- సింగరేణి కార్మికులను నడిరోడ్డు మీద పడేసిన కాంగ్రెస్**
**- బావి తరాల బాగు కోసం బిఆర్ఎస్‌ను గెలిపించండి**
**- రామగుండం బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి**



**గోదావరిఖని, ప్రభాతవార్త** పచ్చగున్న తెలంగాణలో చిచ్చుపెట్టేలా ఆంధ్ర పార్టీలు కుట్రలు చేస్తున్నాయని రామగుండం బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 ఏరియా వర్క్‌షాపు సమీపంలో ఎమ్మెల్యే చందర్ ప్రజా ఆశీర్వాద యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికులను నడిరోడ్డు మీద పడేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే బొగ్గు కుంభకోణం జరిగిందని, గని కార్మికులను కంటికి రెప్పలాగా సిఎం కెసిఆర్ కాపాడుతున్నారని అన్నారు. తెలంగాణ రాక ముందు మన బతుకులు ఎలాగా ఉండేవో ఒక్కసారి ఆలోచించాలని అన్నారు. నవంబర్ 30న జరుగుతున్న ఎన్నికలు సాధారణ ఎన్నికలు కావని అన్నారు. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజాసంక్షేమానికి, కాంగ్రెస్, బిజెపిల ఆధ్వర్యంలో అధికార దాహానికి జరుగుతున్న ఎన్నికలని ఆయన అన్నారు. 14 ఏళ్ల వీరోచిత పోరాటంతో తెలంగాణను సాధించిన సిఎం కెసిఆర్ సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాన్ని ఓర్వలేని తెలంగాణ ద్రోహి అయిన టిడిపి, కాంగ్రెస్‌కు మద్దతుగా నిలవడం, సింగరేణిని ప్రైవేటీకరణ చేయాలని బిజెపికి, జనసేనకు పొత్తు కలపడం, మోసపూరిత విధానాలు మనకు అర్థమవుతున్నాయని అన్నారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో చీకటి అలుముకుందని, కానీ సిఎం కెసిఆర్ పదేళ్ల కాలంలో మీ ఇంటిలో ఆనంద వెలుగులు నిండుతున్నాయని అన్నారు. నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవాలని, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా ఈ నెల 24న సిఎం కెసిఆర్ బహిరంగ సభకు వస్తున్న నేపథ్యంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, కార్పొరేటర్లు ఇంజపురి పులేందర్, బాలరాజ్‌కుమార్, టిబిజికెఎస్, బిఆర్ఎస్ నాయకలు పిటి.స్వామి, నూనె కొమురయ్య, గంద్ర దామోదర్, కనకం శ్యాంసన్, జావిద్ పాషా, వడ్డెపల్లి శంకర్, చెలుకలపల్లి శ్రీనివాస్, మండల రమేష్, పుట్ట రమేష్, శంకర్, మల్లారెడ్డి, దాసరి నర్సయ్య, మల్లయ్య, నాయిని శంకర్, సుంకరి నారాయణ, కౌటం బాబు, ముదిగిరి మల్లేష్, జనగామ మల్లేష్, కర్రావుల మహేష్ తదితరులున్నారు.

# బిఆర్ఎస్ మూడవ సారి అధికారంలోకి రావడం ఖాయం

**- పెద్దపల్లిలో మళ్లీ ఎగరనున్న గులాబీ జెండా - పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ మూడవ సారి అధికారంలోకి రావడం ఖాయం, పెద్దపల్లిలో మళ్లీ గులాబీ జెండా ఎగురుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిజెపి మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇట్యాల బాపురావు, గైశెట్టి రమేష్, ఇట్యాల వంశీకృష్ణ, కొట్టె రాజన్న, గైశెట్టి తిరుపతి రావు, తాళ్లపల్లి తిరుపతి, కొట్టె కనకయ్య, కొట్టె కిషన్, కొట్టె రాజేశం, రాపోలు మల్లయ్య, యాదగిరి కుమార్, గాండ్ల సమ్మయ్య, యాదగిరి పురుషోత్తం, కందునూరి కనకయ్య, కుమార్, సంపత్, శ్రీధర్, అజయ్, మనోహర్‌లు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. దేశంలో మరేతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తోందని తెలిపారు. బిఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, అభివృద్ధి, సంక్షేమ పథకాలే మళ్లీ బిఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గంట రాములు, సర్పంచ్ కోట దామోదర్ రెడ్డి, ఆది రమేష్, ఇట్యాల శ్రీనివాస్, దాసరి కుమార్, నాగరాజు తదితరులున్నారు.



# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రోబోటిక్స్‌పై వర్క్ షాప్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలోని భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలోని రోబోటిక్స్‌పై ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వహణ సోహం అకాడమీ వారి సహకారించే, విద్యార్థినులకు కార్యశాలతో బ్లింకింగ్ ఎల్ఈడీ, బటన్ కంట్రోల్ ఎన్ఈడీ, ఫ్లోయింగ్ ఎల్ఈడీ, సెవెన్ సెగ్మెంట్ డిస్ప్లే, టచ్ సెన్సార్ కంట్రోల్డ్ ఎల్ఈడీ, అల్ట్రాసోనిక్ డిస్టెన్స్ సెన్సార్, స్మార్ట్ ఫోన్ ఉపయోగించి హోమ్ ఆటోమేషన్ లాంటి 21 రకాల రోబోటిక్స్ ప్రయోగాలు చేయడం ద్వారా రోబోటిక్స్, సెన్సార్లకు సంబంధించిన ప్రాథమిక జ్ఞానమును, ఆర్డినో, బోర్డు వినియోగించి, విశ్లేషించు సామార్థ్యాలను నేర్చుకున్నారు. కార్యశాలను ఉద్దేశించి సోహం అకాడమీ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ సహదేవ్ కొమరగిరి మాట్లాడుతూ.. కళాశాలలో ఉన్న భౌతిక శాస్త్ర ప్రయోగశాలలు అద్భుతంగా ఉన్నాయని, విద్యార్థులు ఉత్సాహంగా కార్యశాలలో పాల్గొనడం సంతోషం కలిగించిందని పేర్కొన్నారు. భౌతిక శాస్త్ర విభాగం వారు సోహం అకాడమీ వారి సమన్వయంతో రోబోటిక్స్ క్లబ్ ద్వారా ఉత్తమ ప్రతిభ కనబరిచిన 30 మంది విద్యార్థులతో కరీంనగర్ పట్టణ పరిసర ప్రాంత కళాశాలలు, పాఠశాలల్లో రోబోటిక్స్‌పై ప్రాథమిక అవగాహన, ఆర్డినో బోర్డు వినియోగం ద్వారా విభిన్న ప్రక్రియలను సృజనాత్మకతతో కార్యశాలలను నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ కార్యశాల ద్వారా భౌతిక శాస్త్ర విభాగంలో రోబోటిక్స్ రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు నవ కల్పనలతో ప్రాజెక్టులను చేసే విధంగా ప్రోత్సహిస్తామని భౌతిక శాస్త్ర విభాగాధిపతి నారెడ్డి



సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యశాలను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. ఇలాంటి కార్యశాలను నిర్వహించడం ద్వారా విద్యార్థులు పాఠ్యపుస్తకాల్లోని జ్ఞాన సముపార్జననే కాకుండా దాని వినియోగ, విశ్లేషణ, అన్వయ సామర్థ్యాలను పరిపూర్ణంగా పెంపొందించుకోగలుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యశాలలో ముఖ్య భూమిక పోషించిన సోహం అకాడమీ సభ్యులు రమ్య, పావని, జస్వంత్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎ.షాలిని, గంద్ర శ్రీధర్ రావు, రాధా కిషన్, రాజేందర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలోనే నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందింది





### - కాంగ్రెస్ పాలనలో ఎక్కడ అభివృద్ధి చేసిన దాఖలలు లేవు
### - ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పాలనలోనే కోరుట్ల నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందిందని కాంగ్రెస్ పాలనలో ఎక్కడ అభివృద్ధి చేసిన దాఖలలు లేవని నియోజకవర్గం అభివృద్ధి దశలో ముందుకు సాగడానికి మళ్ళీ కారు గుర్తుకే ఓటు వేసి బిఆర్ఎస్‌కే పట్టం కట్టాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. మంగళవారం పట్టణంలోని 1,2,3,15,25,4,5,6,7,16,17,14,19,21,23 వార్డులలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, తనయుడు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకవర్గం చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తించాలని అలాగే 9 ఏళ్ళ పాలనలో తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను చూడాలని చూసి తెలంగాణ ప్రభుత్వానికి ఓటు వేసి మరోసారి కోరుట్ల నియోజకవర్గంలో తనయుడు కల్వకుంట్ల సంజయ్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మూచ్చటగా మూడోసారి సిఎం కెసిఆర్ ని ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలను కోరారు. ఒక్క బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని వాటితో సంక్షేమంగా జీవించారాని గత ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాలు అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్లు నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

### ఇచ్చిన మాట తప్పని సిఎం కేసిఆర్
### ఆదరించండి నియోజకవర్గం అభివృద్ధి చేస్తా
### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మరోసారి అవకాశం ఇవ్వండి జగిత్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలో విద్యానగర్ రామాలయం దగ్గర,అంగడి బజార్‌లో కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,మాజీ మంత్రి రాజేశంగౌడ్.జగిత్యాల పట్టణ 17,18,20,36వ వార్డులో కార్నర్ మీటింగ్‌లో భాగంగా విద్యానగర్ రామాలయం దగ్గర,అంగడి బజార్‌లలో కార్నర్ మీటింగ్‌లో పాల్గొని ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని,జగిత్యాల పట్టణ అభివృద్ధికి మరింత సహకరించాలని కోరారు ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.అనంతరం పలువురు బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా కండువా వేసి ఆహ్వానించిన శాసనసభ్యులు డా.సంజయ్‌కుమార్. వెంట ఆయా వార్డు కౌన్సిలర్‌లు,పట్టణ,వార్డుల ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.








## యూనివర్సిటీ ఆఫ్ విక్టోరియన్ స్టేట్ ఆస్ట్రేలియాకి
# డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ఈనెల 26 నుండి డిసెంబర్ 12 వరకు అస్ట్రేలియాలోని విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వం వివిధ దేశాల నుండి విద్యావేత్తలను ఆహ్వానిస్తుంది. ఈ సమావేశాలకు పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావును ఆహ్వానించినట్లు పాఠశాలల యాజమాన్యం తెలిపింది. విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వం ఆస్ట్రేలియా వారు దక్షిణ ఆసియా ఖండం నుండి 25 మంది ప్రముఖ విద్యావేత్తలను ప్రత్యేకంగా ఆహ్వానించింది. ఇట్టి విద్యావేత్తల బృందంలో పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ఉండడం గర్వకారణం. 25 మందితో కూడిన ఈ విద్యావేత్తల బృందం విక్టోరియాలోని యూనివర్సిటీ ఆఫ్ మెల్బోర్న్, ఇంటర్నేషనల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, విక్టోరియా యూనివర్సిటీ, మోనష్ యూనివర్సిటీ, స్వీన్ బర్న్ యూనివర్సిటీ, లట్రోబ్ యూనివర్సిటీ, ఆర్ఎంఐటీ యూనివర్సిటీ, డీకిన్ యూనివర్సిటీ, బ్లాక్ బర్న్ హై స్కూల్ సందర్శించనునానరు. తదుపరి విక్టోరియన్ ఎడ్యుటెక్ కంపనీస్ ఇంటర్నేషనల్ ఛాంబర్ సమావేశంలో పాల్గొంటారు. పర్యటనలో భాగంగా విక్టోరియన్ గవర్నమెంట్, దక్షిన ఆసియా విద్యావేత్తలు, ఆస్ట్రేలియా యూనివర్సిటీలు, దక్షిణ ఆసియా విద్యాసంస్థల పార్ట్నర్‌షిప్ అవకాశాలను అన్వేషిస్తారు. ఈ యొక్క పార్ట్నషిప్ విద్యను మెరుగు పరిచే విధంగా కార్యక్రమాలను రూపొందించే అవకాశాలను అభివృద్ధి చేయడానికి తోడ్పడుతుంది. ఈ సమావేశంలో పాల్గొంటున్న పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావును పాఠశాలల డైరెక్టర్లు, ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వియుఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవితప్రసాద్, శ్రీకర్, రితేష్ మెహత, ప్రోగ్రాం హెడ్ గోపీ కృష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రపంచ నలుమూలల అవలంబిస్తున్న ఉత్తమ విద్యా విధానాలను పారమిత పాఠశాలకు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# మల్యాలలో బిజెపి ఎన్నికల ప్రచారం

**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని బిజెపి నాయకులు మంగళవారం గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వమించారు. వేములవాడ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు చేపట్టనున్నటువంటి అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలే కాకుండా సిఎస్ఆర్ ద్వారా అనేక రకాలైన అభివృద్ధి కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్ ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు లోకోజు సతీష్, నాయకులు మార్త సత్తయ్య, సిరికొండ శ్రీను, రాకేష్, సిర్రం తిరుపతి, కుమార్, దురిశెట్టి రాజు, పంచెర్పుల దివ్యసాగర్, చందనపు శ్రీనివాస్, నేదూరి దేవయ్య, గొల్లపల్లి సాయికృష్ణ, మదన్ రావు, పోంచెట్టి అంజయ్య, ఐరేణి హరీష్, అల్లం రాజేష్, మారుపాక శేఖర్, పిసరి వెంకటేష్, మంజూల, లావణ్య, మూడపల్లి ముఖేష్ తదితరులున్నారు.



# ఢిల్లీకి రాజునైనా మీకు కొడుకునే..

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కౌశిక్**

**వీణవంక, ప్రభాత వార్త:**





ఢిల్లీకి రాజునైనా మీకు కొడుకునే, ఇక్కడి ఎమ్మెల్యేకు ఏడుసార్లు అవకాశమిచ్చిరు, మీ దయ.. దండం.. ప్లీజ్ నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ప్రాధేయపడ్డారు. ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని రామకృష్ణాపూర్, మామిడాల పల్లి, ఇప్పలపల్లి, ఎలబాక, గంగారం, బొంతుపల్లి, కిష్టంపేట, లస్మక్కపల్లి, హిమ్మత్ నగర్, కొండపాక, పోతిరెడ్డిపేట గ్రామాల్లోకి ఎమ్మెల్యే అభ్యర్థితో పాటు రాష్ట్ర టూరిజం చైర్మన్ గెల్లు శ్రీనివాస్, ఆయన సతీమణి రాగా ఆయా గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో హజరై డప్పుచప్పుళ్ళతో ఘన స్వాగతం పలి కారు. ఈ సంద ర్భంగా ఆ యన మట్లా డు తూ.... తెలం గాణ ఏర్పాటు కాక ముందు రైతులకు విద్యు త్, సరిపోయే కరెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అంతే కాకుండా రైతులకు పెట్టుబడి లేక వ్యాపారస్తుల దగ్గరికి వెళ్ళి వడ్డికి తెచ్చుకునే వారని, కానీ తెలం గాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని 24 గంటల ఉచిత వి ద్యుత్, రైతు రుణమాఫీ, రై తుల పెట్టుబడి సహాయం ద్వా రా రైతు బంధు, రైతులు అను కోకుండా మర ణిస్తే రైతు భీమా, రైతులు పండించిన పంట ను కొనుగోలు చే య ం డ ం తో పాటు వృద్ధులకు, వితంతువులకు రెండు వేలు, వికలాంగులకు 4వేలు పెన్షన్, సాగునీరు, ప్రాజెక్టులు నిర్మించి ప్రతి ఎకరాకు సాగునీరు అందించి దేశంలోనే ఆదర్శంగా నిలిచిన ఏకైక సిఎం కేసీఆర్ అని కొనియాడారు. రేపు జరగబోయే ఎన్నికల్లో మా బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్యాస్ సిలిండర్ 400, రైతులు, కౌలు రైతులకు పెట్టుబడి సహాయం 16వేలు, రైతు కూలీలకు సంవత్సరానికి 12వేలు, సౌభాగ్య లక్ష్మి క్రింద ప్రతి మహిళకు నెలకు మూడు 3వేలు, సన్నబియ్యం, గృహలక్ష్మి క్రింద ఇంటి నిర్మాణానికి 3వేలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో నా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇక్కడ ఎమ్మెల్యేకు ఏడు సార్లు అవకాశం ఇచ్చారు, నాకు ఒక్క అవకాశం ఇవ్వండి హుజురాబాద్ ను మరో సిద్ధిపేట లాగా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు.

**మీ ఆడబిడ్డగా.. కొంగు సాచి అడుగుతున్న... ఒక్క అవకాశం ఇవ్వండి - అభ్యర్థి సతీమణి**

మేము 15 సంవత్సరాలుగా ప్రజా సేవలో ఉంటున్నాం మీ కష్టసుఖాల్లో పలు పంచుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వ పథకాలను మీ గ్రామాల్లో గడప గడపకు వచ్చి మిమ్మల్నీ ఆశీర్వదించారు. మాకు మీరు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి మీ సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తానని కోరారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు. దీనికి ముందు ఎలబాక గ్రామంలో అభ్యర్థి తో పాటు ఆయన సతీమణి శాలిని వేరు వేరుగా రాములక్క పాట మీద డాన్స్ చేసి గ్రామస్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బాలకిషన్ రావు, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, సర్పంచులు సమ్మిరెడ్డి, బండ సుజాత కిషన్ రెడ్డి, కాంతా రెడ్డి, లక్ష్మి మహేందర్ రెడ్డి, బండారి ముత్తయ్య, అనూష సతీష్ గౌడ్, అరుంధతి, ఎంపిటిసిలు రజిత పుల్లారెడ్డి, వీరా రెడ్డి, స్వరూప, నర్సింహ రెడ్డి, రాంచందర్, నల్ల మమత తిరుపతి రెడ్డి, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాజ్‌కుమార్, నేతలు సమ్మయ్య, తాళ్ళపల్లి శ్రీనివాస్, ప్రశాంత్ తో పాటు ఆయా గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న కౌశిక్ రెడ్డి సోదరుడు, మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని 21, 6వ వార్డులలో హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డికి మద్ధతుగా ఇంటింటి ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో పాడి కౌశిక్ రెడ్డి సోదరుడు పాడి ప్రతీక్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీపతి నరేష్ లు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ సిఎం చేపట్టిన అభివృద్ధి పథకాలను తెలియజేస్తూ మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి పాడి కౌశిక్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ఖదీర్, మార్గ స్వరాజ్, జాన్, అక్బర్, రుస్తుం, వెంకటేష్, శ్రీకాంత్, రాజేందర్, కృష్ణ, వినయ్, మహిళా సంఘం నాయకులు నీల అక్క, యూత్ నాయకులు పాత రాజేష్, మైనార్టీ నాయకులు ఎండి. సిరాజ్, ఇమ్రాన్, ఖలీల్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరం చేసిన బిఆర్ఎస్ ప్రచారం

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో సర్పంచ్ అంకతి సాంబయ్య, ఎంపిటిసి లక్ష్మీ రవీందర్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు సంఘని సాంబయ్య ఆధ్వర్యంలో గడప గడపకు టిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయమని ఓటర్లను అభ్యర్థించారు. సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఓటరుకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి 3వ సారి సిఎంగా కేసీఆర్ ను, ఎమ్మెల్యేగా పాడి కౌశిక్ రెడ్డిని గెలిపించాలని గడపగడపకు ప్రచారం చేస్తూ ఓటర్లను ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గూడూరు గ్రామ బిఆర్ఎస్ నాయకులు, సామాజిక వేత్త వెంగళ శివానందం, కుమ్మరి రవీందర్, తాళ్ళపల్లి ప్రశాంత్, రాజు, రవి, మల్లయ్య, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ 6 గ్యారంటీలతో ప్రచారం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో 6 గ్యారంటీలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలంటూ కార్యకర్తలు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షులు కొండ రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు మారేపల్లి మహేష్, మొండెద్దుల నాగరాజు, బొమ్మల అమర్, పంజాల రాజేష్, మెర్యాకరి శ్రీనివాస్, మారేపల్లి సత్యపాల్, చల్లూరి హరీష్, గ్రామశాఖ అధ్యక్షులు పోతిరెడ్డి ఓదెలు పాల్గొన్నారు.

## ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలు

**రుద్రంగి ప్రభాతవార్త :**



రుద్రంగి మండల కేంద్రంలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంఘ సభ్యులు ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. అనంతరం గంగపుత్ర సంఘం అధ్యక్షుడు దేశవేణి ధర్మేంధర్ మాట్లాడుతూ గంగపుత్ర సంఘం సభ్యులు ఐకమత్యంతో తమ సమస్యలపరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యకక్రమంలో ఉపాధ్యలు చిట్టపురం భూమయ్య, కార్యదర్శి దావల రవిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సెర్ప్ పిపిసి కొనుగోలు కేంద్రాల సందర్శన

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**



జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ, తకళ్లపెల్లి, అనంతారం, లక్ష్మిపూర్, తిమ్మాపూర్, పోరండ్ల, సెర్ప్ కొనుగోలు కేంద్రాలను సందర్శించడం జరిగింది. కేంద్రాల్లో రైతు నమోదు, కొనుగోల్లు, టాబ్‌లో నమోదు, పుస్తకాల నిర్వహణ, నాణ్యత ప్రమాణాల పరిశీలన తదితర అంశాలను పరిశీలించడం జరిగింది. రూరల్ మండలంలో 15 కేంద్రాల నుండి 26460 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోల్లు వేగవంతం చేయాలని తెలియజేయడం జరిగింది. ఎపియం వి. గంగాధర్, సిసిలు మరియ, గంగారాం, రవింధర్, యంఎస్ అధ్యక్షురాలు యం. సత్తవ్వ, విఓఏలు కమిటీ సభ్యులు, రైతులు తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**బచ్చన్నపేట, నవంబరు 21 ప్రభాతవార్త :**

మండలంలోని పడమటికేశ్వాపూర్ గ్రామాని కిచెందిన ఎర్రోల్ల యాదగిరి కుమారుడు మరణించగా వారి కుటుంబానికి కాంగ్రెస్‌పార్టీ సీనియర్ జిల్లా నాయకులు జంగిటి విద్యానాథ్ మంగళవారం పరామర్శించి రూ. 5వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కుటుంబాలను ఆదుకోవడంలో ముందుంటానని అన్నారు. కార్యక్ర మంలో అరగొండ పర్శ రాములు, నిమ్మ శ్రావణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో 2లక్షల ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తాం

**- కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో 2లక్షల ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ప్రజాదీవెన యాత్రలో భాగంగా మంగళవారం 38, 47, 48, 42, 31, 26వ డివిజన్లలో జరిగిన కార్యక్రమంలో ప్రజలను కలిసి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ చెప్పిన ఇంటికో ఉద్యోగం హామీ ఏమైందని ప్రశ్నించారు. విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు రాస్తే పేపర్ లీకేజీ అయి పరీక్షలు రద్దు చేయడం జరిగిందని, ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మమత్యలు చేసుకుంటున్నారని, ఆత్మహత్యలకు కెసిఆర్ ప్రభుత్వం కారణమని అన్నారు. మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి ఓటు



ద్వారా బుద్ధి చెప్పాలని కోరారు. మన ప్రాంతం బొందల గడ్డగా చేసి ఇతర ప్రాంతాలకు వలసపోయే పరిస్థితిని స్థానిక శాసన సభ్యుడు చేశారని అన్నారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒకేసారి రెండు లక్షల ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. పెన్షన్ 4వేల రూపాయలు ఇస్తామని, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయవచ్చని, ఆరోగ్య శ్రీ ద్వారా 10లక్షల వరకు ఉచితంగా వైద్యం చేసుకోవచ్చని, సొంత స్థలం ఉంటే ఇల్లు కట్టుకోవడానికి 5లక్షల రూపాయలు ఇల్లు లేని వారికి స్థలంతోపాటు ఆరు లక్షల రూపాయలు ఇస్తామని, 500లకే ఇస్తామని, రేషన్ షాపులో 9రకాల వస్తువులు ఇస్తామని, పెళ్లి చేసుకునే ప్రతి మహిళకు లక్ష యాభై వేల రూపాయలతోపాటు తులం బంగారం ఇస్తామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని తెలిపారు. అంతకు ముందు పలువురు రాజ్‌ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. రామగుండం నియోజక వర్గ ప్రజలు తనను ఆశీర్వదించాలని, ఈ ప్రాంత సమస్యలపై గత 25 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న తనను చేతి గుర్తుకు ఓటు వేసి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులున్నారు.

## పిఓ, ఎపిఓలకు పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, పోలింగ్‌పై శిక్షణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గ పరిధి ఎన్టీపీసీ ఆడిటోరియంలో మంగళ వారం, బుధవారం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ ఆదేశాల మేరకు పిఓ, ఎపిఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడిందని ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి సంపత్ రావు తెలిపారు. పిఓ, ఎపిఓలకు ఈసిఐచే జారీ చేయబడ్డ పోలింగ్ విధుల హ్యాండ్ బుక్ అందజేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ అధికారి హ్యాండ్ బుక్‌లను రెండు, మూడు సార్లు చదవాలని, వాటిని అనుసరించి పిఓ, ఎపిఓ యొక్క విధులు, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు విధులు సమయం తేదీలు వివరాలను వివరించడం జరిగింది. ప్రొజెక్టర్ ద్వారా ప్రత్యక్షంగా ఈవిఎం మిషన్‌ల పని తీరు, సియు, బియు, వివిప్యాట్‌లపై పూర్తి శిక్షణ, అవగాహన ఇస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా, రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ పాల్గొని, పిఓ, ఎపిఓలను ఉద్దేశించి పలు సూచనలు, నియమ, నిబంధనలను తెలియజేశారు.



కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి జ్యోతి, మాస్టర్ ట్రైనర్స్ బృందం, పిఓ, ఎపిఓలు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం, రామగిరి కృషి విజ్ఞాణ కేంద్రం ఆధ్వర్యంలో మల్లారెడ్డి యూనవర్శిటీ అగ్రికల్చర్ బిఎస్సీ విద్యార్థులు మంగళవారం గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి రైతు వేదిక వద్ద పిఆర్ఎ కార్యక్రమం నిర్వహించి, అధ్యయనం చేశారు. మల్లారెడ్డి యూనివర్శిటీ విశ్వ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు రైతులు చేసే వ్యవసాయ పనులు, వారి అనుభవాన్ని తెలుసుకొని గ్రామంలోని ఇతర రైతుల దగ్గర కూడా వివిధ పంటలలో చేసే వ్యవసాయ పనులు, మేలు రకం విత్తనాలు, విత్తన శుద్ధి, ఎరువులు, పురుగుల మందులకు సంబంధించిన వివరాలను సేకరించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్ ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అలివేణి, సర్పంచ్ గాండ్ల మల్లేశం, బ్రాహ్మణపల్లి ఇన్‌ఛార్జి శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్న, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ టి.వినోద్ కుమార్, యూనివర్శిటీ ఇన్‌ఛార్జి యుగేంధర్, డాక్టర్ మహేష్, ఎఈవో శ్వేత, ఉప సర్పంచ్ ఓదెల రాజు, పంచాయతీ కార్యదర్శి కిరణ్, రైతులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను తిరిగి అప్పగింత

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని వెంగళాయిపేట గ్రామానికి చెందిన రాగల్ల రమేష్ పొగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి మంగళవారం సెల్ ఫోన్‌ను బాధితుడికి ఎస్ఐ సతీష్ అప్పగించారు. సెల్ ఫోన్ పొయిందని బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అతని సెల్ ఫోన్ వివరాలు సీఈఐఆర్ ఫోర్టల్‌లో నమోదు చేసామని ఎస్ఐ తెలిపారు. పోయిన సెల్ ఫోన్‌లో దొరికిన వ్యక్తి సిమ్ వేయగా వెంటనే సీమ్ వివరాలు పెగడపల్లి పోలీస్ స్టేషన్‌కు రావటం జరిగిందన్నారు. వచ్చిన వివరాలతో దొరికిన వ్యక్తి దగ్గరి నుండి మొబైల్ స్వాధీనం చేసుకొని బాధితుడు రమేష్‌కు తిరిగి పోన్‌ను అప్పగించమన్నారు. ఎవరైన వారి సెల్ పొగొట్టుకుంటే వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫోన్ ఐయంఈఐ వివరాలతో ఫిర్యాదు చేయాలని ఎస్ఐ సతీష్ సూచించారు.

## అమ్మ చారిటబుల్ ట్రస్టు చేయూత

పాలకుర్తి, నవంబరు 21 ప్రభాతవార్త :



పాలకుర్తి పట్టణకేంద్రానికి చెందిన కమ్మగాని శ్రీను అనారోగ్యంతో మరణించగా కుటుంబాన్ని పరామర్శించి యాభై కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను జీడి. వేదశ్రీ సంజయ్ మొదటి పుట్టినరోజు సందర్భంగా బాధిత కుటుంబానికి ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ అందచేశారు. కార్యక్రమంలో మృతుడి కుటుంబ సభ్యులు రాపాక అశోక్, కమ్మగాని రమేష్, ముద్దరబోయిన సంతోష్, చెరిపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## రాష్ట్ర స్థాయి గవర్నర్ పురస్కారానికి అర్హత సాధించిన గాయత్రి విద్యానికేతన్ గైడ్స్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఈ నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు శ్రీ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో నిర్వహించిన తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్‌లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌కు చెందిన గైడ్స్ 8వ తరగతికి చెందిన ఎ.మహాలక్ష్మి, పి.విష్ణు ప్రియ, సిహెచ్.లయవర్ధిని, జి.సాహిత్య, 7వ తరగతికి చెందిన ఎన్.శ్రీలాస్య, 9వ తరగతికి చెందిన కె.వైశాలీలు పాల్గొని అద్భుత ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి గవర్నర్ పురస్కారానికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా గవర్నర్ పురస్కారానికి అర్హులైన గైడ్స్‌ను పెద్దపల్లి డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి) చేతన అభినందిస్తూ సర్టిఫికేట్స్ ప్రదానం చేసి, రాష్ట్ర స్థాయిలో కూడా ఇలాగే అద్భుత ప్రతిభ చూపి, రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, గైడ్ కెప్టెన్ స్రవంతి తదితరులున్నారు.

## ఈవిఎం మిషన్‌ల రెండవ ర్యాండమైజేషన్ నిర్వహణ

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గ పరిధిలోని రిటర్నింగ్ కార్యాలయంలో మంగళవారం ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా, రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ ఆధ్వర్యంలో నామినేషన్ అభ్యర్థుల వారి పోలింగ్ ఏజెంట్‌ల సమక్షంలో ఈవిఎం మిషన్‌ల రెండవ ర్యాండమైజేషన్ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం ఈవిఎం మిషన్ల వరుస సంఖ్య, పోలింగ్ కేంద్రాల వరుస సంఖ్య, ఏయే పోలింగ్ కేంద్రానికి ఎన్ని ఇవిఎం మిషన్లు కేటాయించబడ్డాయన్న వివరాలను పూర్తి ప్రక్రియను నామినేషన్ అభ్యర్థులు, వారి ఏజంట్‌ల సమక్షంలో వారి ప్రతిపాదనల మేరకు ర్యాండమైజేషన్ చేశారు. ర్యాండమైజేషన్ అనంతరం వివరాల పట్టికను ప్రింట్ కాపీ రూపంలో ప్రతి ఒక్క నామినేషన్ అభ్యర్థికి ఒక సెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నామినేషన్ అభ్యర్థులు, వారి పోలింగ్ ఏజంట్‌లు పాల్గొన్నారు.

## గ్రంధాలయంతో జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు

దుగ్గొండి, నవంబర్ 21, ప్రభాతవార్త

విద్యార్థులు గ్రంధాలయంతో జ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చునని ప్రధానోపాధ్యాయుడు ఎలగొండ రామ స్వామి అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో మంగళవారం గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా లైబ్రేరి పితామహులైన రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేశారు.

# ప్రతి పౌరుడు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-మండల కేంద్రంలో విద్యార్థులచే అవగాహన ర్యాలీ**
**- స్వీప్ నోడల్ ఆఫీసర్ ప్రేమలత**

ఏటూర్‌నాగారం, నవంబర్ 21, ప్రభాతవార్త:





ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వీప్ నోడల్ ఆఫీసర్ ఇపి ప్రేమలత ఆధ్వర్యంలో ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో స్వీప్ ప్రత్యేక ఓటర్ల చైతన్య ర్యాలీని మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో ఓటు అనేది ఓ గుర్తింపు అని దాన్ని నమ్ముకోవాలి తప్ప అమ్ముకోకూడదని విద్యార్థులు నినాదాలు చేస్తూ వై జంక్షన్ కూడలి వరకు కళాకారులచే ఓటు హక్కు వినియోగంపై చైతన్య గీతాలు ఆలపిస్తూ ఈ ర్యాలీలో విద్యార్థులు మానవహారంగా నిర్వహించారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జె. చిన్నా అధ్యక్షతన కళాశాల సమావేశ మందిరంలో నూతనంగా ఓటరుగా నమోదైనటువంటి విద్యార్థినీ, విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎలాంటి ప్రలోభాలకు లోనవమని, నీతి, నిజాయితీలతో మా విద్యార్థుల బవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని మేము, మా కుటుంబ సభ్యులు, మా చుట్టు పక్కల వారిని కూడా చైతన్యవంతుల్ని చేస్తామని తెలియజేశారు.

ప్రిన్సిపల్ చిన్నా మాట్లాడుతూ ఓటింగ్ సందర్భంగా నిస్పక్షపాతంగా వ్యవహరించాలని కుల, మత, బంధు ప్రీతి లేకుండా నిజాయితీతో వ్యవహరించాలని సూచించారు. అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఘన్ సింగ్ మాట్లాడుతూ కొత్తగా ఓటు హక్కును వినియోగించుకోబోతున్న యువత అందరూ కూడా డబ్బుకు అమ్ముడు పోకుండా నిజాయితీతో వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా ఎన్నికల ఐకాన్ నియమితులు వివేక్ మాట్లాడుతూ యువత లక్ష్యాన్ని నిర్దేశించుకునేప్పుడు ఎట్టి పరిస్థితులలో వెనుకడుగు వేయవద్దని, అనుకున్నది సాధించే వరకు పట్టుదలతో శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్వీప్ నోడల్ అధికారిణి ఇపి ప్రేమలత మాట్లాడుతూ ఎన్నికలు అనేవి కుల మతాలకు అతీయుతంగా జరుపుకునే ప్రజా స్వామ్య పండుగ అని నూతనంగా ఓటు నమోదైన యువతీ, యువకులు తమ ఓటు హక్కును ఎటువంటి ప్రలోబాలకు లోనవకుండా నిజాయితీగా వినియోగించుకోవాలని సూచించారు. సరైన నాయకుడిని ఎన్నుకొని సమాజాభివృద్ధికి ప్రశ్నించే గొంతుకగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ( ప్రొటెక్షన్ ఆఫీసర్ హరికృష్ణ, సఖి, లీగల్ ఆఫీసర్ కర్నె ప్రణయ్ ప్రసాద్, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్‌వైజర్ సుదర్శన్, కేసు వర్కర్ చంటి, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## జోహర్ స్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శన

వెంకటాపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త :



వెంకటాపూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఉన్న జోహర్ స్కూల్‌లో మంగళవారం విద్యార్థులచే వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఆహారం, ఆరోగ్యం, రోడ్డు భద్రత, కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన, నివారణ విషయాలపై చార్టుల రూపంలో ప్రయోగ రూపంలో తిలకించి ఉత్తమమైన మొదటి బహుమతి వెంకటాపూర్ మాడ్రన్ విలేజ్, రెండవ బహుమతి అక్వాటిక్ ప్లాంటేషన్, మూడవ బహుమతి ట్రాఫిక్ నియంత్రణ ప్రదర్శనలను నిర్వహించడం జరిగింది. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో న్యాయ నిర్ణేతలుగా మెరుకూరి ఐలయ్య, రామిడి క్రిష్ణారెడ్డి, జంగిలి రవి, గంగ్రకోట కుమార స్వామి, రాయనబోయిన వినోద్ కుమార్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ జహీద్ రేష్మ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు లలిత, శ్వేత, కవిత, రజిత, అర్పిత, దివ్య, మధుకర్, సుధాకర్, క్రాంతి కుమార్ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖోలో రాజేశ్వరి ప్రతిభ

కేసముద్రం, నవంబర్ 21, ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొన్న కేసముద్రం విలేజ్ ఉన్నతపాఠశాల విద్యార్థిని జి రాజేశ్వరి తన ప్రతిభను ప్రదర్శించి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ఆ పాఠశాల హెచ్ఎం జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. అండర్ 14 విభాగంలో ఖోఖో పోటీల్లో జిల్లాస్థాయిలో ప్రతిభ ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపికైన రాజేశ్వరి ఈనెల 15 నుండి మూడు రోజుల పాటు మెదక్ జిల్లా తూప్రాన్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొందని, ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి రాజేశ్వరి ద్వితీయస్థానం సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయసిబ్బంది పాఠశాల పిఇటి రామన్నను, రాజేశ్వరిని అభినందించారు.

## మృతి చెందిన తిరుపతికి విప్లవ జోహార్లు

భూపాలపల్లి, నవంబర్21, ప్రభాతవార్త



ప్రమాదంలో అమరుడైన తోకల తిరుపతికి విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి చంద్రగిరి శంకర్ వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మంచిర్యాల జిల్లా నాయకుడు తోకల తిరుపతి ప్రమాదంలో అమరుడయినందున ఆయన కుటుంబానికి విప్లవ జోహార్లు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని, మంచిర్యాల జిల్లాలో విప్లవోద్యమంలో పనిచేసిన తిరుపతి కార్మికులను సంఘటితం చేస్తూ ఉద్యమాలలో భాగస్వాములను చేసారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు, నూతన ప్రజాస్వామిక విప్లవంను ముందుకు తీసుకుపోవటానికి కట్టుబడి ఉంటామని ప్రకటించారు.

## బీరన్న గుడి నిర్మాణానికి విరాళం

భూపాలపల్లి (మొగుళ్ళపల్లి), నవంబర్ 21, ప్రభాతవార్త



మండల కేంద్రంలో బీరన్న గుడి నిర్మాణానికి గ్రామానికి చెందిన ఎర్రబెల్లి జనార్దన్ రావు స్మారకార్థం వారి సతీమణి ఎర్రబెల్లి భారతీ, సోదరులు మాజీ ఎంపిటిసి ఎర్రబెల్లి వనిత పున్నం చందర్ రావు,ఎర్రబెల్లి కోటేశ్వరరావుల కుటుంభ సభ్యులు రూ.లక్ష నూట పదహారు వేల రూపాయల విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీకి మంగళవారం అందజేశారు.కార్యక్రమంలో గోల్ల,కురుమ సంఘం నాయకులు ఆకుల వీరన్న,యాదండ్ల యొండయ్య,భాషిక కుమార స్వామి,బోయిని రవి,బోయిని తిరుపతి,బండారి మల్లేషం,కోడారి శ్రీనివాస్.ఉడుత కుమార స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## వృద్దులు,దివ్యాంగులకు ఇంటి నుండే ఓటు

పెద్దవంగర,నవంబర్21,ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా దివ్యాంగులకు, వృద్దులకు ఫారం 12డి ద్వారా ఇంటి వద్ద నుండే ఓటు వేసే కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎంపిడిఓ వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కొరిపల్లి, మోత్యతండా, ఆర్పీ తండా, పోచారం గ్రామాలలో రహస్య ఓటింగ్ పద్ధతిలో ఓటు వేయించారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని పోలీసు భద్రత నడుమ వీడియోగ్రఫి జరిపించిన అనంతరం బ్యాలెట్ బాక్సులను పాలకుర్తి రిటర్నింగ్ అధికారి ఎదుట జమచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శులు సురేందర్, రజిత, మణికుమార్, రమాదేవి, పోలీస్ సిబ్బంది, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో భారీ మెజార్టీ తేవాలి

పెద్దవంగర,నవంబర్21,ప్రభాతవార్త



నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితో పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ మెజార్టీ తేవాలని ఆరోగ్యశ్రీట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్.సుధాకర్‌రావు అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గంట్లకుంట, కాన్వాయిగూడెం గ్రామాల కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకుర్తిలో సిఎం కేసిఆర్ సహకారంతో ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎన్నో అభివృద్ది పనులు చేశారన్నారు. ఆరోగ్యశ్రీ విషయంలో గుండె, లివర్ ఎంత పెద్ద సమస్య వచ్చినా కూడా ఆరోగ్యశ్రీ ఆసుపత్రికి వెళ్లి వాట్సప్ ద్వారా సమాచారం అందించినా ఒక గంటలో వైద్యం చేయించే బాధ్యత నాది అని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వర్‌రావు, మండలపార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, జెడ్పిటిసి సుధీర్‌రెడ్డి, జ్ఞానేశ్వరచారి, ఆరుట్ల వెంకటరెడ్డి, సర్పంచ్ శోభాప్రసాద్‌రావు, ఎంపిటిసి సబితవెంకన్న, ముజిబుద్దీన్, చిరంజీవి, కృష్ణ, సంజయ్, సోమన్ననాయక్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు గవర్నర్ కార్యాలయం నుండి లేఖ

కేసముద్రం రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త



మండలంలోని నర్సింహులగూడెం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొడిపాక రమేష్ ఇటీవల విద్యార్థులతో పరిసరాల విజ్ఞానశాస్త్ర బోధనలో భాగంగా భావ ప్రసార నైపుణ్యాల పెంపుకోసం దీపావళి పర్వదినం సందర్భంగా 3, 5 తరగతుల విద్యార్థులతో రాష్ట్రపతికి, గవర్నర్‌కు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టుకార్డులు పంపించారు. ఇందుకు గాను రాష్ట్ర గవర్నర్ తిరిగి విద్యార్థులందరికి శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని గవర్నర్ సంతకంతో కూడిన లెటర్‌ను పాఠశాలకు పంపించారు. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, సహ ఉపాధ్యాయుడు ప్రభాకర్‌లు గవర్నర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఓటు వేయండి

– న్యాయం, ధర్మం వైపు నిలబడండి

– కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్‌రెడ్డి



**మునుగోడు నవంబర్ 21 ప్రభాతవార్త**

మునుగోడు మండలంలోని రత్తిపల్లి, గంగోరిగూడెం, జమస్తాన్‌పల్లి, గుండ్లోరిగూడెంలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మితోపాటు కోడలు తరుణ్యారెడ్డి, జడ్‌పిటిసి నారబోయిన స్వరూపరాణి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి గ్రామాల్లో గడప గడపకుతిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ను దత్తత తీసుకుంటున్నామని చెపి ్ప ఉప ఎన్నికల్లో హామీ ఇచ్చి బిఆర్‌ఎస్ నాయకులు మోసం చేశారన్నారు. రాజ గోపాల్‌రెడ్డి ఎలాంటివారో మునుగోడుకే కాదు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి తెలుసన్నారు. ఎక్కడ ఉన్నా న్యాయం, ధర్మం అభివృద్ధి కోసం పోరాడి మరో సారి మీ వద్దకు వచ్చిన రాజగోపాల్‌రెడ్డిని ఆదరించి మునుగోడు అభివృద్ధికి బాటలు వేసుకోవాలన్నారు. కుటుంబం కంటే నియోజకవర్గ ప్రజల కోసం తపించే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించుకోవలసిన అవసరం ఈ ప్రాంత ఓటర్లకు ఉందన్నారు. తెలంగాణ మొత్తం బిఆర్‌ఎస్ పాలనలో దోపిడీలకు నిలయంగా మారిందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు, పేదలకు రేషన్‌కార్డులు ఇచ్చే దిక్కే లేకుండా పోయిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్‌పార్టీ ఆలోచించి ఆరు గ్యారంటీల అభివృద్ధి పథకాలను తీసుకొచ్చిందని ఓటర్లు ఆలోచించి హస్తం గుర్తుపై ఓటు వేసి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీమనపల్లి సైదులు, సీనియర్ నాయకులు పోలగాని సత ్యం, మాదగోని

# జైవీర్‌రెడ్డిని గెలిపించండి

కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ

పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**నాగార్జునసాగర్, నవంబర్ 21, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ అభ్యర్థి జైవీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నందికొండ మున్సిపాలిటీ 9 వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ అన్నారు. నాగార్జునసాగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై మంగళవారం నందికొండ మున్సిపాలిటీ 9వ వార్డు ఈర్ల రామకృష్ణ, 6వ వార్డు కౌన్సిలర్ నాగరాణివిక్రమ్ ఆధ్వర్యంలో నిర్మల, జాని చుక్క సునంద, జానకిరెడ్డి, సువార్త, కారంపొడి శివకుమార్, మైలపల్లి రమణ, చిత్రం శ్యాం, బిఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి కుందూరు జైవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రంగారెడ్డి, శ్రీను, నియోజకవర్గ సీనియర్ నాయకులు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడుకు ఏపీ హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేసిన వేమూరి

**మునగాల ప్రభాతవార్త:**

ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ కేసులో బ్యాంకు ఖాతాలకు నిధులు మళ్లించారని ఏపీ మాజీ సీఎం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై కేసు నమోదు చేసి 370 కోట్ల నిధులను షెల్ కంపెనీలకు మళ్లించి అక్రమాలకు పాల్పడ్డారని కేసు నమోదు చేసి 22 నెలల తర్వాత ఆయనను నిందితుడిగా చేర్చి రిమాండ్ విధించి 53 రోజులు జైల్లో ఉంచి రాజకీయంగా లబ్ధిపొందాలలని చేసిన ప్రయత్నం బెడిసి కొట్టిందని మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు వేమూరి సత్యనారాయణ మండల కేంద్రలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు అరెస్టు అయిన సందర్భం నుంచి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు పార్టీలకు రాజకీయాలకు అతీతంగా ఆయనకు మద్దతునిస్తూ, చంద్రబాబు నాయుడు ఎలాంటి తప్పు చేయరని కడిగిన ముత్యంలా బయటకు వస్తారని, ఎన్నో నిరసన దీక్షలు, పూజలు, ప్రార్ధనలు చేశారని, ప్రజలందరి దీవెనలతో భగవంతుడి ఆశీస్సులతో ఏపీ హైకోర్టు సిఐడి అధికారులు చంద్రబాబు నాయుడు తప్పు చేశారని నేటికీ ఎలాంటి ప్రాథమిక ఆధారాలు సేకరించలేకపోయిందని, నిధులు దుర్వినియోగం అయినట్లు ఎలాంటి ఆధారాలు లేవని తెదేపా ఖాతాలోకి నిధులు చేరాయినందుకు ఎలాంటి స్పష్టమైన ఆధారాలు సిఐడి వద్ద లేవని భావించి హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఆరోగ్యం పట్ల పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : ఎసిపి మొగిలయ్య

**చౌటుప్పల్, నవంబర్ 21 ప్రభాతవార్త**



పోలీసులు విధి నిర్వాహణలో ప్రజా రక్షణకై పాటుపడే పోలీసులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చౌటుప్పల్ ఎసిపి వై. మెగిలయ్య అన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ సిపి డిఎస్. చౌహాన్ ఆదేశాల మేరకు చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రభుత్వ వైద్యులు కాటం రాజు, మనోహర్, సత్యనారాయణ, ఎండి. ఖలీల్, శ్రీనివాస్, పిళ్లై, వేణుగోపాల్, కె. పద్మావతి, గంగాధర్‌లు పాల్గొని వైద్య పరీక్షలను నిర్వహించారు. వైద్య పరీక్షలను నిర్వహించి ఆరోగ్యం పట్ల పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్, ఎస్ఐలు యాదగిరి, ధనుంజయ్య, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

# కేఆర్‌ఆర్‌లో ఓరియంటేషన్ కార్యక్రమం

**కోదాడ రూరల్ ప్రభాతవార్త:**



కేఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైబ్రరీ సెన్స్ డిపార్ట్మెంట్ లైబ్రరీ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం. నాగు మాట్లాడుతూ.. విద్యార్థులు సోషల్ మీడియాలో సమయాన్ని వృధా చేసుకోకుండా కళాశాలలో ఉన్న గ్రంధాలయానికి వెళ్లి పఠనా శక్తిని పెంపొందించుకోవాల్సిందిగా విద్యార్థులకు సూచించారు. కళాశాల గ్రంధాలయ అధ్యాపకులు మాతంగి, యాకోబు మాట్లాడుతూ.. విద్యార్థులకు గ్రంధాలయంలో అన్ని పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని చదివి పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని కోరారు. కళాశాల లైబ్రరీలో అందరూ మేధావుల కవుల, రాజనీతివేత్తల అద్భుతమైన గ్రంధాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎస్. రామారావు, అధ్యాపకులు వి. వెంకటేశ్వరరెడ్డి, నిర్మల, ఎస్ఎం. రఫీ, జి. ఎల్. ఎన్. రెడ్డి, రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసే నాయకుడినే గెలిపించండి : సుర్వి వేణుగౌడ్

**బీబీనగర్, నవంబర్ 21 ప్రభాతవార్త**

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర ్భంగా మాజీ సర్పంచు సుర్వి వేణుగౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి చెందాటంలే కాంగ్రెస్ గెలుపుతోనే సాధ్యమౌతుందన్నారు. అనిల్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పంజాల ఆంజనేయులుగౌడ్, ఉప సర్పంచు రంగా గోపాల్‌గౌడ్, చంద్రగాని కొండల్‌గౌడ్, ఎండి. అఫ్రోజ్ అలీ, అరిగె శ్రీధర్, ఉప్పలయ్య, తోట మహేష్ తదితరులున్నారు.



# జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

**చిట్యాల, నవంబర్ 21, ప్రభాతవార్త**



జిల్లాస్థాయి హాకీ పోటీలకు చిట్యాలలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి ఒర్సు జనార్ధన్ ఎంపికయ్యారు. ఈమేరకు నల్లగొండ పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన పోటీలలో జనార్ధన్ జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనాడు. ఈసందర్భంగా జనార్ధన్‌ను పాఠశాల డైరెక్టర్ శ్రీధర్, ప్రిన్సిపల్‌లు అభినందించారు.

# అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

**అనంతగిరి ప్రభాతవార్త:**



తెలంగాణ శబరిమలగా విరజిల్లుతున్న అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప సన్నిధిలో సోమవారం నుండి 48 రోజుల పాటు భక్తులకు అందించే నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం 30వ రోజు నిర్వఘ్నం కొనసాగింది. మంగళవారం దాతలుగా హైదరాబాద్ వాస్తవ్యులు కొండపల్లి రంగారావు, ధర్మపత్ని వాసంతిలు వ్యవహరించారు. సుమారుగా 130 మంది అయ్యప్పలు స్వామి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, వల్లాపురపు కాంతారవు, యరసాని రవి, డేగ హనుమంతు, మేకల వినయ్, కొత్తపల్లి సాయి, అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గంలో బలంగా వీస్తున్న కాంగ్రెస్ పవనాలు

## శ్రీధర్‌బాబును భారీ మోజార్టీతో గెలిపించుకుందాం

## నియోజకవర్గం ఎన్నికల కోఆర్డినేటర్ శ్రీనివాసరావు




మంథని - ప్రభాతవార్త

మంథని అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ అనుకూల పవనాలు బలంగా ఉన్నాయని ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు భారీ మోజార్టీతో విజయం సాధిస్తాడని టిపిసిసి ప్రధానకార్యదర్శి మంథని నియోజకవర్గం ఎన్నికల కోఆర్డినేటర్ కుసుభ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటా ్లడారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మంథని నుండి భారీ మోజార్టీతో శ్రీధర్‌బాబు విజయం సాధిస్తాడని కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక బాధ్యతలు చేపట్టుతాడని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గంలో ప్రభుత్వం నిర్వహించిన సర్వేలోకూడ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని తేలిందని ఎవరెన్ని కుట్రలు చేసినా మంథనిలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేన్నారు. మంథని నుండి గెలిచిన పివి నరసింహారావు రాష్ట్ర ముఖ్యమంత్రిగా దేశ ప్రధానిగా ఉన్నారని అదేవిధంగా శ్రీపాదరావు స్పీకర్‌గా ఉన్నారని భవిష్యత్తులో శ్రీధర్‌బాబు రాష్ట్రంలోని అత్యున్నత పదవిలో ఉంటాడని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి శ్రీధర్‌బాబును భారీ మోజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, టిపిసిసి ఎన్నికల కమిటి సభ్యుడు శశిభూషణ్‌కాచే, మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, జిల్లా ప్రధానకార్యదర్శి కుడుదుల వెంకన్న, జిల్లా కార్యదర్శి ఊదరి శంకర్, వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, మండల వైస్ ఎంపిపి స్వరూప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

# అడ్లూరికి మద్దతుగా కర్ణాటక ఎమ్మెల్యే బసవన్న గౌడ తుర్విహార్ ప్రచారం



గొల్లపల్లి, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా డిసిసి అధ్యక్షులు, ధర్మపురి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు మద్దతుగా కర్ణాటక ఎమ్మెల్యే బసవన్న గౌడ తుర్విహార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కర్ణాటకలోని సంక్షేమ పథకాల గురించి బిఆర్ఎస్ ప్రభుత్వం అబద్దపు ప్రచారాలు చేస్తున్నాయని, కర్ణాటక మాదిరిగానే తెలంగాణలో కాంగ్రెస్ 6 గ్యారంటీలను అమలు చేస్తామని వివరించారు. అన్ని వర్గాల ప్రజలకు, యువతకు, రైతులకు, కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్బంగా తెలియజేశారు.

# ఎస్టీయు మండల అధ్యక్షునిగా నరసింహారావు

మంథని - ప్రభాతవార్త



మంథని మండల ఎస్టీయు ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షునిగా ఈదులపల్లి నరసింహారావు, ప్రధాన కార్యదర్శిగా ములకల్ల రాజశేఖర్ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా శేషాద్రి, శైలజ, దివాకర్, శ్రీకాంత్, కార్యదర్శులుగా రాము, లక్ష్మణ్, ప్రసన్న, శైలజకుమారి, సుప్రియ, నగేష్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా పరమేష్, శ్యామల, కనకయ్య, శ్రీనివాస్‌లు ఎన్నికైనారు.

# మహిళా కాంగ్రేస్ ఆద్వర్యంలో విస్తృతంగా ఆరు గ్యారెంటీల ప్రచారం



రామగిరి-ప్రభాతవార్త

కాంంగ్రేస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను మరియు మేనిఫెస్టోలో కొత్తగా చేర్చిన అంశాలపై సెంటినరీకాలనీ టౌన్ లో గడపగడపకు తిరుగుతూ ఆరు గ్యారెంటీ కార్డులను వాటి గురించి ప్రజలకు వివరించి పంపిణీ చేసిన రామగిరి మండల మహిళా కాంగ్రేస్ శ్రేణులు. ఈ సందర్భంగా ఉమ్మడి కమాన్‌పూర్ మాజీ ఎంపీపీ కోరుకొప్పుల నీరజ తులసీరాం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రేస్ తోనే సాద్యం అని, రాష్ట్రంలోని పేదప్రజలకు అండగా కాంగ్రేస్ పార్టీ ఉంటుందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో గ్యారెంటీ కార్డులో చెప్పిన ప్రకారం హామీలు అన్ని కాంగ్రేస్ పార్టీ అమలు చేస్తుందని తెలిపారు. నాలుగు పర్యాయాలుగా శ్రీధర్‌బాబును ఆదరించిన మీరు మన ప్రాంత అభివృద్ధి కోసం మరోసారి ఆదరించి దీవించాలని కోరారు. వారివెంట మహిళా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన మైనార్టీ నాయకులు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ ఫ్లవర్ మర్చంట్ సాజిద్ భాయ్ కొడుకులు మజీద్, ముజాహిద్, 50 మంది కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించిన శాసన సభ్యులు డా. సంజయ్‌కుమార్. వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మైనార్టీ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



చండూరు, 21నవంబర్, ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీలో గల 8వ వార్డులో బిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు భూతరాజు దశరథ నాయకత్వంలో బిఆర్ఎస్ శ్రేణులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు సంగెపు శ్రీనివాస్, గండూరి నగేష్, నాగిళ్ల శంకర్, దోటి చంద్రశేఖర్, కారింగు గణేష్, బోడ హనుమంతు, బొమ్మకంటి శ్రీనివాసులు, సంగెపు సతీష్, భూతరాజు వెంకన్న, దోటి నాగరాజు, కలిమికొండ శేఖర్, యాదయ్య, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో పలువురి చేరిక



చండూరు, 21నవంబర్, ప్రభాతవార్త:

చండూరు పట్టణంలోని 9వ వార్డుకు చెందిన పలువురు బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా చలమల కృష్ణారెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి తనపై విశ్వాసంతో పలువురు స్వచ్ఛంధంగా బిజెపిలో చేరుతున్నారని అన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలియజేశారు. పార్టీలో చేరిన చెరుపల్లి కృష్ణ, చిట్టిప్రోలు నరసింహ, చిట్టిప్రోలు రాములు, గానుగు శ్రీరాములు , చెరుపల్లి నరేష్, చిలుకూరి సత్యనారాయణ, వర్కాల నరేందర్, ఆనందపు వీరయ్య, చెరుపల్లి రాజు, చెరుపల్లి వెంకటేశంలకు ఆయన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కోమటి వీరేశం, మండల పార్టీ అధ్యక్షుడు కాసాల జనార్ధన్‌రెడ్డి, తడకమళ్ల శ్రీధర్, తిరందాసు శ్రీను, ఆంజనేయులు, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

# సిద్దపల్లి నర్సరీని పరిశీలించిన ఎంపిడివో



కమాన్‌పూర్ - ప్రభాతవార్త

కమాన్‌పూర్ మండలంలోని సిద్దిపల్లి గ్రామ నర్సరీని ఎంపిడివో విజయకుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నిర్ధేశించిన టార్గెట్ ్సను పూర్తిచేయాలని ఆయన పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. ఆయన వెంట ఎంపివో శేషయ్యసూరి, పంచాయితీ కార్యదర్శి బోగె వికాస్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్యాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కమాన్‌పూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

కమాన్‌పూర్ - ప్రభాతవార్త

కమాన్‌పూర్ మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామంలోని ఇస్లాం నగర్‌లో వారు ఇంటింటి ప్రచారాన్ని చేశారు. కా ం గ్రెస్ పార్టీ ప్రకటించి ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు ఓట్లు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాం గ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి శ్రీధర్‌బాబును గెలిపించుకుందాం

## కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నివర్గా లకు న్యాయం జరుగుతుంది: దుద్దిళ్ల శ్రీనుబాబు



మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి శ్రీధర్‌బాబును గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్నివర్గాల వారికి మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని పలువార్డుల్లో ఆయన కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రట్టణంలోని నడివీధి, పెంజరుకట్ట, గాంధీచౌక్, అంబేద్కర్ చౌరస్తా, శ్రీపాదచౌక్‌తో పాటు పలువార్డుల్లో ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనన కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోతో పాటు ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. గాంధీచౌక్ ఏరియాలోని రాష్ట్రపతి హోటల్‌లో ఆయన పూరీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణ మాఫీ చేస్తుందని అన్నారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అధ్వర్యంలో రూపొందించిన మ్యానిఫెస్టో ద్వార అన్ని వర్గాల వారికి పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందన్నారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్‌ను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అందిస్తుందని, రైతులకు,కౌలు రైతులకు రైతుబందు అందిస్తుందన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం మంథని మండలంలోని రైతులు ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల వారు పూర్తిస్థాయిలో నష్టపోతున్నను వారికి ప్రభుత్వం ఇంతవరకు నష్టపరిహారం చెల్లించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యను ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పరిష్కరిస్తాడని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. అదేవిదంగా మ్యానిఫెస్టోలో చెప్పినవన్ని తప్పకుండా అమలు చేయటం జరుగుతుందన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో అమలు చేస్తామన్నారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీదర్‌బాబును అధిక మోజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, ప్రచారకన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, మండల పార్టీ అద్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా ప్రధానకార్యదర్శి జనగామ నర్సింగరావు,మండల వైస్ ఎంపిపి స్వరూప్‌రెడ్డి,వర్కింగ్ ప్రసిండెంట్ బూడిద శంకర్, మాజీ ఎంపిటిసి మేదరవేని పర్వతాలు యాదవ్, కూర కోటేష్, కుడుదుల వెంకన్న, నూకల బానయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, డిసిసి కార్యదర్శి అయేషా ఫాతిమా ఆరిఫ్, మంథని కౌన్సిలర్ పెండ్రు రమసురేష్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి ఒడ్నాల ప్రవల్లిక,ఎక్లాస్‌పూర్ సర్పంచ్ చెన్నవేన సదానందం, పోతారం సర్పంచ్ జాగరి స్వప్న సదానందం, ఎంపిటిసిలు పెండ్లి చైతన్య ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జనగామ రత్నదీప నర్సింగరావు, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, ఊట్ల అనిల్‌రెడ్డి, జోడు రమేష్, కెక్కెర్ల సందీప్, దుద్ధిళ్ల గణపతి, కాంగ్రెస్ నాయకులు ఆజీంఖాన్, పోలు శివ, కొమ్మిడి నరేష్, పురుషోత్తంరెడ్డి, కూర విజయ, మూల సరోజన, మార్నాక నిహారిక, సువర్ణ కల్పన, మాదాసి పద్మ, గుడిమల్ల సుగుణ, సోషల్‌మీడియా ఇంఛార్జి ఆరెల్లి కిరణ్‌గౌడ్‌పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం పోరాడిన వారిపైన కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెట్టింది

## - ఓయు జెపిసి అధ్యక్షుడు శ్రీరాం

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన అనేక మంది ఉద్యమకారులపైన ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి ఉద్యమకారులను చిత్రహింసలకు గురిచేసిందని ఓయు జెపిసి అధ్యక్షుడు గడ్డం శ్రీరాం అన్నారు. మంగళవారం మంథనిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వం తెలంగాణ కోసం పోరాడిన విద్యార్థులపైన ప్రశ్నించిన వారిపైన అనేక కేసులు పెట్టిందన్నారు. అసెంబ్లీలో తెలంంగాణకు ఒక్క రూపాయి కూడ ఇవ్వనని అసెంబ్లీలో చెప్పిన ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డికి మంత్రివర్గ ంలో కీలకపదవిలో ఉన్న ఆనాటి మంత్రి శ్రీధర్‌బాబు ఎందుకు మాట్లాడలేదన్నారు. తనపైన కూడ అనేక కేసులు పెట్టించి థర్డ్‌డిగ్రిని పోలీసులు ప్రయోగించారని తనపైన కేసులుపెట్టడానికి కారణం ఆనాటి మంత్రి శ్రీధర్‌బాబు అని ఆయన అన్నారు. మంథనిలో దొరలపాలన పోయి బహుజనుల పాలన రావాలన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధును ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు.




# కుటుంబ కలహాలతోనే కారు ధ్వంసం

## కాంగ్రెస్‌పై నిందలు వేయడం సిగ్గు చేటు

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ




ముత్తారం, ప్రభాతవార్త:

కుటుంబ కలహాలతోనే కారు ధ్వంసం చేసుకొని, ఆ నిందను కాంగ్రెస్ పార్టీపై వేయడం సిగ్గు చేటని ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. మంగళవారం ముత్తారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో శ్రీధర్‌బాబుకు అడవి శ్రీరాంపూర్‌లో ప్రజల నుంచి వస్తున్న ఆదరణ ఓర్వలేకనే బిఆర్‌ఎస్‌పార్టీ కుట్రలు చేస్తుందని ఆయన అన్నారు. అడవి శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ బర్ల రాధమ్మ భర్త చంద్రమౌళి ఆమె కుమారులు వేర్వేరు పార్టీల్లో ఉంటూ ఎన్నికల సమయంలో బిఆర్‌ఎస్ పార్టీకి అమ్ముడుపోయి పుట్ట మధూకర్‌కు ఆదరణ రావడానికి ఇలాంటి నీచమైన పనులకు దిగజారడం సిగ్గు చేటని అన్నారు. వారి కారు అద్దాలు వారి కుటుంబ సభ్యులే పగలగొట్టుకొని, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేయించారని అనడం సరికాదని అన్నారు. ఇలాంటి కుట్రలను గ్రామస్తులు, మండల ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బియ్యాని శివ కుమార్, నాయకులు తూటి రఫీ, వాజిద్ పాషా, బైరి రాజు, గాదం శ్రీనివాస్, సింగం వంశీ, తుమ్మల సదానందం, వీరగోని అంజి, కోల విజయ్ గౌడ్, బోడ రత్నాకర్ తదితరులున్నారు.

# మతిభ్రమించి మాట్లాడిన కల్వకుంట్ల కవిత

## మంథనిలో శ్రీధర్‌బాబు గెలుపు ఖాయం

## మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు



ముత్తారం, ప్రభాతవార్త.

మంథని నియోజక వర్గానికి వచ్చిన కల్వకుంట్ల కవిత పూర్తిగా మతిభ్రమించిన విధంగా మాట్లాడారని, ఇక్కడ అభివృద్ధి పనులు జరిగిన కనిపించకపోవడం కల్లుండి చూడలేని గుడ్డివాడిలాగా కవిత మాట్లాడారని మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు అన్నారు. ముత్తారం ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథనిలో మరోసారి దుద్దిళ్లశ్రీధర్‌బాబు గెలుపు ఖాయమని ఆయన స్పష్టం చేశారు. లిక్కర్ స్కామ్, సింగరేణిలో అవినీతి అక్రమాలతో అడ్డంగా దొరికిపోయిన కవిత మంథని వచ్చి అబద్ధాలు ప్రచారం చేశారని, దీంతో కాంగ్రెస్ పార్టీకే మరింత ఆదరణ పెరిగిందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బియ్యాని శివ కుమార్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, తూటి రఫీ, తాటిపాముల శంకర్, బుచ్చం రావు, రాపలి రామన్న, కోల విజయ్ గౌడ్, బోడ రత్నాకర్, జక్కుల రమేష్, వెల్మారెడ్డి సంజీవ రెడ్డి, గూట్ల రవీందర్, బైరి రాజు, సెగ్గెం వంశీ, వీరగోని అంజి, లక్కం ప్రభాకర్ తదితరులున్నారు.

# మంథని వార్త

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మచ్చుపేట సర్పంచ్



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ సర్పంచ్ మేడగోని సతీష్ గౌడ్ సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు మంథని ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ శ్రీధర్‌బాబు గెలుపు కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడిపటిసి నాగినేని జగన్మోహన్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైదం వరప్రసాద్, ఆరెల్లి కొమురయ్య గౌడ్, మహిళా మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ, నాయకులు దుండె రాజేశం, గోవిందుల ఆనంద్ తదితరులున్నారు.

# కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన 15 మంది బిఆర్‌ఎస్ కార్యకర్తలు ఎఐసిసి కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి శ్రీధర్‌బాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో ఇనుముల కొమురయ్య, రాములు, ఉప్పలయ్య, లక్ష్మయ్య, సదానందం, సది, రాజేశం, ఓదెలు, అర్జున్, ఓదెలు, మ్యాదరి రవి, రమేష్, రేణిగుండ్ల శ్రీనివాస్ తదితరులున్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుచ్చం రావు, విష్ణు గౌడ్ తదితరులున్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోషిణీ

## పార్టీకండువా కప్పిన ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త

మంథని బిఆర్‌ఎస్ నాయకురాలు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరంభట్ల సంతోషిణీ శ్రీనివాస్, ఉప్పట్ల సర్పంచ్ బడికెల నర్సయ్య, మాజీ ఎంపిటిసి ఎడ్ల సత్యనారాయణతో పాటు వారి అనుచరులు సోమవారం రాత్రి ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబును అధిక మోజార్టీతో గెలిపించుకోవటానికి తాము శాయశక్తులా కృషిచేస్తామన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మాట్లాడుతూ మంథని మండలంలోని ప్రతి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంకితభావంతో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, ఎంపిపి కొండ శంకర్, వైస్ ఎంపిపి స్వరూప్‌రెడ్డి, పోతారం సర్పంచ్ జాగరి స్వప్న సదానందం, ఎక్లాస్‌పూర్ సర్పంచ్ చెన్నవేన సదానందం, జగదీశ్, నాయకులు పాల్గొన్నారు.



# సక్రమంగా పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు






- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- అత్యవసర సర్వీసుల వారి కోసం రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు
- ప్రతి ఓటరుకు తప్పనిసరిగా ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేయాలి
- పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేసి అవసరమైన శిక్షణ అందించాలి
- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో డ్రిసిబ్యూషన్,రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు
- రాజకీయ పార్టీలు,అభ్యర్థులకు అవసరమైన అనుమతులను నిబంధనల మేరకు సకాలంలో అందించాలి
- రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్,జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్,రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు.రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ పోలింగ్ రోజు అత్యవసర సేవలు కింద విధులునిర్వహించే ఓటర్లు తమ ఓటు హక్కు ముందస్తుగా వినియోగించుకునేందుకకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని, ధరఖాస్తు చేసుకున్న ఓటర్లకోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రాలుఏర్పాటు చేయాలని అన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులకు తప్పనిసరిగా ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల జాబితా వివరాలను అందజేయాలని అన్నారు.ఇంటి వద్ద నుంచి ఓటు సేకరణ వివరాలను ప్రతి రోజు మీడియా ద్వారా తెలియజేయాలని అన్నారు.పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం,గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో 60 శాతం వెబ్ క్యాస్టింగ్ చేయాలని,మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కెమరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ నివేదిక వివరాలను సమర్పించాలని అన్నారు. జిల్లాలో ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేయాలని, ప్రతిరోజూ ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీపై నివేదిక అందించాలని, ప్రతిరోజూ నోడల్ అధికారి ద్వారా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీపై రివ్యూ నిర్వహించాలని అన్నారు.పోలింగ్‌రోజు విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి,ఈవియం కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియపూర్తి చేసి,వారికి అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు,రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎన్నికల ప్రచారం సంబందించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిదుల, అభ్యర్థుల నుంచి వచ్చే ధరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ బాష మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ కోసం 1141 ధరఖాస్తులు రావడం జరిగిందని, ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎసెన్షియల్ ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకునేందుకు టీమ్‌లను ఏర్పాటుచేశామని, ఆయా ఓటర్ల వద్దకు టీమ్‌లు ఎన్నికల కమీషన్ వెళ్లి ఓటును వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు.ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత, దివాకర్, రిటర్నింగ్ అధికారులు, ఆర్డీవోలు నరసింహమూర్తి, రాజేశ్వర్, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా పని చేయాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**చందుర్తి, ప్రభాతవార్త:** ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా పని చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. చందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన నర్సింగపూర్, ఆశిరెడ్డిపల్లె, తిమ్మాపూర్, జోగాపూర్, మల్యాల గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను మంగళవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన భద్రత చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే సమస్యాత్మక ప్రాంతాల్లో వీలైనంత ఎక్కువగా ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహన తనిఖీలు నిర్వహించి, ఓటర్లకు భద్రతా భావాన్ని కలిగించాలని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుంచి జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా విధులు నిర్వహించారని, పోలింగ్ సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ఎన్నికల ప్రచారం ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటు వినియోగించుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. రెట్టింపు ఉత్సాహంతో పటిష్ట ప్రణాళికతో విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డిఎస్‌పి నాగేంద్ర చారి, సిఐ కిరణ్ కుమార్, ఎస్ఐ అశోక్ పాల్గొన్నారు.

# ఇంటి నుంచి ఓటు సేకరించే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లిలోని అమర్ నగర్‌లో జరుగుతున్న ఇంటి నుంచే ఓటు సేకరించే ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మంగళవారం పరిశీలించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ కాన్ మాట్లాడుతూ దివ్యాంగులకు 80 ఏళ్ల పైబడిన వృద్ధులకు భారత ఎన్నికల కమీషన్ ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునేందుకు 622 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారి కసం ప్రత్యే ఎన్నికల బృందాలు ఏర్పాటు చేసి ఓటర్ల ఇంటి నుంచి ఓటు హక్కు సేకరిస్తున్నామని అన్నారు. పోలింగ్ సమయంలో ఓటర్‌కు గోప్యత ఉండే విధంగా అవసరమయ్యే ఏర్పాట్లు చేస్తున్నామని, పెద్దపల్లి నియోజక వర్గ పరిధిలో బ్యాలెట్ పత్రాలతో ప్రిసైడింగ్ అధికారి, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి, పోలీసు అధికారులతో బృందంగా వెళ్లి ఓటర్ల నుంచి ఓటు స్వీకరిస్తున్నామని, ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు స్వీకరించే ప్రక్రియను పూర్తి స్థాయిలో వీడియో రికార్డింగ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సి హెచ్. మధుమోహన్, తహశీల్దార్ రాజ్‌కుమార్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# అభివృద్ధిని చూసి ఓటేయండి

- ఎట్లుండే ముస్తాబాద్ ఎట్లైంది : కేటిఆర్



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచారంలో భాగంగా ముస్తాబాద్‌లో రోడ్‌షోలో పాల్గొన్న కెటిఆర్‌ను ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎట్లుండే ముస్తాబాద్ ఎట్లా అయ్యింది అని మొదలు పెట్టిన ప్రసంగంలో మండలంలో చేసిన అభివృద్ధి మొత్తాన్ని ప్రజలకు వివరించి, అభివృద్ధిని చూసి ఓటేసి ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఎండాకాలంలో అలుగుదుక్కుతున్న పెద్ద చెరువు మత్తడి గురించి, గతంలో కరెంట్ కష్టాల గురించి, ప్రధానంగా ప్రస్తావించారు. మండలంలోని గ్రామాల పేర్లను ప్రస్తావిస్తూ చేసిన అభివృద్ధి పనులను తెలియజేశారు. రాష్ట్రంలో మొట్టమొదటి మోడల్ గ్రామ పంచాయతీని ముస్తాబాద్‌లో కట్టించింది గుర్తు చేశారు. ఎండాకాలంలో ఎగువ మానేరును పరవళ్లు పెట్టించి పంట సాగుకు చివరి ఆయకట్టు వరకు నీరందించిన విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. సర్వతో ముఖాభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ రోడ్డు షోలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# తనిఖీలలో జప్తు చేసిన కోటి 60లక్షల 46వేల 860 రూపాయలు

- కోటి 19లక్షల 46వేల 860 రూపాయల విడుదల



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన కోటి 60లక్షల 46వేల 860 రూపాయల్లో, కోటి 19లక్షల 46వేల 860 రూపాయలు విడుదల చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఇప్పటి వరకు కోటి 60లక్షల 46వేల 860 రూపాయల నగదు జప్తు చేసి, సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ, కోటి 19లక్షల 46వేల 860 రూపాయల నగదును విడుదల చేసినట్లు తెలిపారు. సరైన ఆధారాలు సమర్పించనందున 41లక్షల రూపాయల నగదు విడుదల చేయలేదని తెలిపారు.

# విద్యార్థులకు నాసా కిట్లు అందజేత

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** చైతన్య టెక్నో పాఠశాలలో జరిగిన నాసా ప్రోగ్రాంకు అతిథిగా విచ్చేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కోటి వెంకటరమణ నాసా కిట్‌లను విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ టి.సచిన్ మాట్లాడుతూ ఈ నాసా కార్యక్రమం వలన అనేక ప్రయోజనాలు ఉండడమే కాకుండా విద్యార్థులకు అంతరిక్షం గురించి కూడా తెలుస్తుంది.అంతే కాకుండా విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన కలుగుతుంది.దీనివల్ల భవిష్యత్తులో వచ్చే సమస్యలను సులభంగా చేధించవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ మురళికృష్ణ,సిబ్యాచ్ ఇంచార్జీ వంశీకృష్ణ,నాసా ఇంచార్జీ సంజీవ్,భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులైన అలేఖ్య,మహేంధర్,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

